


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 13, జనవరి 2026 16 పేజీలు




2లో...

## మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సమ్మక్క - సారలమ్మ మేడారం మహా జాతర బ్రోచర్, పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం



2 లో..

# వీధి కుక్కలను చంపిన వారిపై.. కేసులు

**ఆలస్యంగా వెలుగులోకి**

**300 వీధి కుక్కలను క్రూరంగా హత్యలు**

**ఇద్దరు గ్రామ కార్యదర్శులు, ఇద్దరు సర్పంచ్ లపై కేసు నమోదు**

**హన్మకొండ బ్యూరో,జనవరి 12, (ప్రభాతవార్త) : కుక్కలను సామూహిక హత్యలకు గ్రామ సర్పంచులు, సెక్రటరీలు, కొందరు వ్యక్తులు బాధ్యుల ని ఆరోపణలతో జంతు సంరక్షణ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించిన ఘోర నేరం క్రింద జంతు సంక్షేమ కార్యకర్త ఫర్జానా బ్నేగ, స్ట్రే అనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ జి ఓ) క్రూరత్వ నివారణ మేనేజర్ ఆదు లాపురం గౌతమ్ శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి అధి కారిక ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది.**

హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రం, ఆరెపల్లి గ్రామంలో కుక్కల బెడద వల్ల జనాలను కరుస్తున్నాయనే నేపం కారణంగా వీధి కుక్కలను జనవరి 6,7,8 తేది లలో గ్రామ కార్యదర్శులు,, సర్పంచ్ లు,



2 లో..

## ప్రజాసమస్యలకు మొదటిప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజల సమస్యలను తీర్చడానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా లోని వివిధప్రాంతాల నుండి తమసమస్యలను విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వారు ఇచ్చిన దరఖాస్తులను తీసుకోని సంబంధిత అధికారులకు తగుఆదేశాలు జారీ చేశారు.ఈ విధంగా ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమానికి 43దరఖాస్తులు రాగా వాటిని సంబంధితశాఖ అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణి అనంతరం వివిధ అంశాలపైన అధికారులతో

# చలి.. పంజా!



**ప్రభాతవార్త, మహబూబాబాద్ బ్యూరో**

శీతల గాలుల ప్రభావము జనజీవనంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. రెండు రోజులుగా శీతల గాలులు వణికిస్తున్నాయి. మరో మూడు నాలుగు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఒకవైపు చలి తీవ్రత మరోవైపు శీతల గాలుల ప్రభావము జనాన్ని అవస్థలకు గురిచేస్తుంది. రాత్రి ఉష్ణోగ్రతలు పూర్తిస్థాయిలో పడిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు కూడా అంతంత మాత్రంగానే నమోదు అవుతున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు రాష్ట్రవ్యాప్తంగా నమోదు అవుతున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంటుంది. తెలంగాణ రాష్ట్రం వైపు తూర్పు ఆగ్నేయ దిశల నుంచి దిగువ స్థాయి గాలులు వీస్తుండడంతో రానున్న మూడు నాలుగు రోజుల్లో చలితోపాటు 11 నుంచి 15 డిగ్రీల నడుమ ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. రెండు రోజులుగా శీతల గాలులు బెంబేలెత్తిస్తున్నాయి. తీవ్ర చలితో ఇంటికే పరిమితమవుతున్న జనం శీతల గాలులతో చికాకు పడుతున్నారు. ఈ విధమైన ఎముకలు కొరికే చలిని ఎప్పుడూ చూడలేదని జనం పేర్కొంటున్నారు. ఒకవైపు పొగ మంచు మరోవైపు చలి, శీతల గాలులు ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఉదయం 10 గంటల తర్వాతే ప్రయాణము ప్రారంభించాల్సిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం ఐదు ,ఆరు గంటలకు ప్రయాణాలు నిలిపివేయక తప్పడం లేదు.

**వణికిస్తున్న శీతల గాలులు**

**బెంబేలెత్తుతున్న జనం**

**పగటిపూట ప్రయాణానికి ప్రాధాన్యత**

**మరో మూడు నాలుగు రోజులు**

**శీతల గాలుల ప్రభావం**

**రాత్రిపూట ప్రయాణానికి జంకుతున్న జనం**

**ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రభుత్వము సెలవులు ప్రకటించడంతో తెలంగాణ ప్రాంతం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి ప్రయాణించే వారు డే సమయం ప్రయాణానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. రాత్రి సమయంలో ప్రయాణించేందుకు జంకుతున్నారు. జాతీయ రహదారి 65 పై ఉదయం వేళల్లో వాహనాల రద్దీ తీవ్రమైంది. నిమిషానికి 45 నుంచి

2 లో..

## చలి.. పంజా!

(మొదటి పేజీ తరువాయి..)

50 వరకు వాహనాలు టోల్గేట్లను దాటుతున్నట్లు అంచనా వేశారు. దీనిని బట్టి డే సమయంలో ఎన్ని వాహనాలు జాతీయ రహదారిపై వెళ్తున్నాయో అర్థం అవుతుంది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము ప్రయాణించే వారి సంఖ్య, వాహనాల సంఖ్య కూడా పెరిగింది. రాత్రి వేళల్లో ప్రయాణానికి పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతోనే అంతా ఉదయం వేళల్లో ప్రయాణిస్తుండడంతో రద్దీ తీవ్రంగా ఉందని అర్థమవుతుంది. ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఈనెల 20 వరకు జాతీయ రహదారిపై రద్దీ ఉంటుంది. చలిని, శీతల గాలులను సైతం లెక్కచేయకుండా పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరము పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి సమయంలో కూడా పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రయాణిస్తున్న వాహనాలను గమనిస్తున్నారు. ఇది ఇలా ఉండగా శీతల గాలులను తట్టుకునేందుకు మంకీ క్యాప్ లు, షట్టర్లు పొద్దస్తమానం వేసుకోక తప్పడం లేదు. ద్విచక్ర వాహనాల మీద ఉదయం వేళల్లో ప్రయాణించేటప్పుడు చేతులకు గ్లౌజులు, మంకీ క్యాప్ ధరించి వాహనాలను నడుపుతున్నారు. వృద్ధులు పూర్తిస్థాయిలో గృహలకే పరిమిత మయ్యారు. ఉదయం వేళల్లో శీతల గాలులను తట్టుకునేందుకు చలిమంటలు వేసుకుంటున్నారు. శీతల గాలుల కారణంగా ప్రతి ఒక్కరూ వేడినీళ్లతోనే స్నానాలను ఆచరిస్తున్నారు. ఇంతకుముందు చలి నీళ్లతో స్నానాలు ఆచరించిన జనం శీతల గాలుల కారణంగా వేడి నీళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. హీటర్లు వినియోగిస్తున్నారు. చల్లనీలతో స్నానం చేసేందుకు ఎంత మాత్రం ఆసక్తి చూపటం లేదు. వాతావరణ శాఖ హెచ్చరికతో జనం మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాతావరణం లో మార్పులు వస్తున్నాయి. ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. బంగాళాఖాతంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు వాయుగుండాలి ప్రభావము రాష్ట్రానికి తూర్పు ఈశాన్య దిశల నుంచి వీస్తున్న గాలులతో శీతల గాలులు తీవ్రం కావడం దీంతో చలి కూడా పెరిగింది. ఈ నెలాఖరులో తేలికపాటి వర్షాలు కూడా పడవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు అవుతుంది.

## వీధి కుక్కలు చంపిన వారిపై కేసులు

(మొదటి పేజీ తరువాయి..)

సర్పంచ్ భర్త, ఉప సర్పంచ్ సామూహికగా కుక్కలను చంపమని కిందరికి చెప్పడం తో వాటిని చప్పడం జరిగింది. ఈ వ్యవహారంలో మాజీ కేంద్ర మంత్రి జోక్యం చేసుకొని సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ఇన్స్పెక్టర్లతో మాట్లాడి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం మృతిచెందిన జంతువులకు చట్ట ప్రకారం పోస్ట్మార్టం నిర్వహించడం కోసం ఆదేశించారని పిర్యాదు దారుడు ఆదులాపురం గౌతమ్ ఒక ప్రకటన విడుదల చేయారు. వీధి కుక్కల జనాభాను నియంత్రించడానికి ఏకైక శాస్త్రీయ, మానవీయ పరిష్కారం అనిమల్ బర్త్ కంట్రోల్ మాత్రమేనని స్పష్టం చేశారు. అనిమల్ బర్త్ కంట్రోల్ రూల్ 2023 అమలులో వైఫల్యం స్థానిక సంస్థల నిర్లక్ష్యం వల్లనే వీధి కుక్కల సంఖ్య పెరిగిందని తెలిపారు. అందువల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా సామూహిక స్టెరిలైజేషన్ (వంధ్యకరణ) యాంటీ రేబీస్ టీకాల కార్యక్రమాలను ప్రారంభించాలి అని ఆయన కోరారు. చట్టవిరుద్ధ హత్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిష్కారం కాదు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చని ఆయన హెచ్చరించారు.

# పెరుగుతున్న నిర్బంధం మారిన దోపిడీ తీరు

**పురోగమనంలో కమ్యూనిస్టులు**

**చారిత్రక మలుపుగా ఖమ్మం సభ**

**మీడియా సమావేశంలో కూనంనేని**




ఖమ్మం టౌన్, ప్రభాతవార్త

బిజెపి పాలనలో నిర్బంధం పెరుగుతుందని బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో ఒక పక్క హతమారుస్తూ మరో పక్క ప్రశ్నించే వారిని అర్బన్ నక్సల్స్ పేరుతో నిర్బంధాలకు గురి చేస్తున్నారని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడం ద్వారా అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని బిజెపి భావిస్తుందని కూనంనేని తెలిపారు. ఖమ్మంలో జనవరి 18న జరగబోయే సభ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఓ మైలురాయిగా నిలవనుందని ప్రజా ఉద్యమాలకు కీలక మలుపు కానుందని ఆయన తెలిపారు. సోమవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ వందేళ్ల పోరాట చరిత్ర ఏ పార్టీకి లేదన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు కీలక భూమిక పోషించారని ఆయన తెలిపారు. సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారన్నారు. దేశంలో రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థి, యువజనులు, ఉద్యోగులు, ఇప్పటి సాఫ్ట్వేర్ల సహా ఎవరికి అన్యాయం జరిగినా వారి పక్షాన ఆలోచించేది. ఆందోళన చేపట్టేది కమ్యూనిస్టులేనన్నారు. దోపిడీ, పీడన వివక్షలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడుతున్నారన్నారు. ఇప్పుడు దోపిడీ తీరు మారిందని ఒకప్పుడు బ్లాక్ కాలర్ నేరాలు ఉంటే ఇప్పుడు వైట్ కాలర్ నేరాలు పెరిగిపోయాయని మనిషిని మనిషిగా నిలబెట్టి సర్వం దోచుకోవడం జరుగుతుందన్నారు. నవీన దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని కూనంనేని స్పష్టం చేశారు. కమ్యూనిస్టులకు నిర్బంధాలు కొత్త కాదని ఆవిర్భావం నుంచి నిర్బంధాలను ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు. నిర్బంధాలు పెరిగిపోతున్నాయని పాలకులు ఎవరైనా ఒకే వైఖరిని అవలంబిస్తున్నారని హక్కులను హరిస్తూ స్వేచ్ఛను దూరం చేస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని పెట్టుబడిదారి దేశం అమెరికా నడిబొడ్డున యువత సోషలిజాన్ని కాంక్షి స్తూ ప్రదర్శనలు నిర్వహిస్తుందంటే ప్రపంచ ప్రజల్లో వస్తున్న మార్పును గమనించవచ్చునని ఆయన తెలిపారు. అనేక దేశాలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తున్నారని ఇది పురోగమనానికి సూచిక అన్నారు. భారతదేశంలో సైతం కమ్యూనిస్టుల ఐక్యత పురోగమించవచ్చునని సిపిఐ భావిస్తుందని ప్రజలు సైతం కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలని కోరుకుంటున్నా రన్నారు. సీట్లు, ఓట్లలో వెనక బడిన కమ్యూనిస్టులు ఎప్పుడు సంస్థాగతంగా బలహీనపడలేదని కూనంనేని తెలిపారు. ఇప్పటికే బలమైన ఉద్యమ నిర్మాణాలు చేయగలిగిన సత్తా దమ్ము కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ఆర్థిక అంతరాల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వందేళ్ల పోరాట చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సంసిద్ధులను చేసేందుకు జనవరి 18న ఖమ్మంలో చారిత్రిక సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు సౌహర్ద సందేశాలు ఇచ్చేందుకు దేశ విదేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కూడా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. 20భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్లో ప్రధాన వామపక్షాల నేతలు డి. రాజా, ఎంఎ బేబీ, దీపాంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య, జి. దేవరాజన్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ కార్యవర్గ కౌన్సిల్ సమావేశాలు మూడు రోజులు ఖమ్మంలో జరగనున్నాయని తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, రామ్మూర్తి పాల్గొన్నారు.



## మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి..)

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దీపక్ చౌదరీ ఇంట్లో మంత్రికి అల్పాహార విందు

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించిన రాష్ట్ర మంత్రి**

ఖమ్మం టౌన్ ప్రభాతవార్త,

నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరీ ఆహ్వానం మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం చేరుకున్నారు. దీపక్ చౌదరి నివాసానికి విచ్చేసిన మంత్రి తుమ్మలను కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా ఆహ్వానించి ఘన సత్కారం చేశారు. అనంతరం మంత్రి అల్పాహార విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు ప్రతి కార్యకర్త ఒక్కటిగా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాంతాలను తెలిపేందుకు స్థానిక నాయకులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ శక్తి పెరగడానికి సమన్వయం, నిబద్ధత అత్యంత ముఖ్యమని మంత్రి సూచించారు

# నేత్రపర్వంగా గిరి ప్రదక్షణ

**ధనుర్మాసం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**వైభవముగా పుష్పయాగం**

ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త;

స్వయంభు దివ్యక్షేత్రంగా విరాజి ల్లుతున్నస్తంభాద్రి లక్ష్మీ నృసింహస్వామి (గుట్ట) గిరిప్రదక్షణ సోమవారం నేత్రపర్వంగా జరిగింది. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం గుట్ట ఖమ్మం లో ఉదయం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారికి శ్రీ పుష్పయాగం కార్యక్రమము అత్యంత వైభవముగా నిర్వహించారు ధనుర్మాసం సందర్భంగా భక్తులు గిరిప్రదక్షణలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో గిరి ప్రదక్షణలో ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, రాఘవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఆలయ కార్య నిర్వాహణ అధికారి కొత్తూరు జగన్మోహన్ రావు, దేవాదాయ శాఖ అధికారులు, భక్త బృందం ఆధ్వర్యంలో స్వామివారి గిరి ప్రదక్షణ సాగింది. పోలీసులు ముందస్తు చర్యలు తీసు కోవటంతో గిరి ప్రదక్షణ ప్రశాంతంగా నిర్వహిం చారు. ప్రతీనెల స్వామి వారి జన్మనక్షత్రం రోజున గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో, అర్చక బృందం తెలిపింది. ఈ గిరి ప్రదక్షణ సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమై రాత్రి8 గంటల వరకు నిర్వహించారు. గిరి ప్రదక్షణ సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఉండ టంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిం చారు. ఆలయంనుంచి ప్రారంభమై గుట్ట చుట్టూ తిరుగుతూ గుట్ట పైకి గిరి ప్రదక్షణ నిర్వహించారు. ప్రదరణ అనంతరం కొండపై ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసిన స్వాతి నక్షత్ర జ్యోతిని వెలిగించి భక్తులు దివ్యజ్యోతి దర్శనం చేసుకున్నారు.

# జాతీయ స్థాయిలో పారా త్రోబాల్‌కు ఎంపికైన నెక్కొండ ఆణిముత్యం

**-బాల్యం నుంచే పోలియో..**
**-వికలాంగుడిగా కాదు.. విజేతగా నిలిచాడు**
**-పారా అథ్లెట్‌శ్రీలంకలో పారా త్రోబాల్ పోటీల్లో సిల్వర్ మెడల్**
**-దాతల సహాయం కోసం ఎదురుచూపు**





నెక్కొండ, జనవరి 12, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన వికలాంగ క్రీడాకారుడు మంకాల రాజశేఖర్ పట్టుదల, ఆత్మవిశ్వాసం, అద్భుతమైన సంకల్పశక్తికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారు. అనేక అవరోధాలను అధిగమిస్తూ జాతీయ స్థాయిలో పారా త్రోబాల్‌కు ఎంపికై తన గ్రామానికే కాదు యావత్ తెలంగాణకే గర్వకారణంగా మారారు. అయితే, భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనాల్సిన ఈ సమయంలో ఆర్థికంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ దాతల కోసం ఎదురుచూస్తున్నారు. చదువుతోపాటు ఆటలంటే ప్రాణంగా భావించిన రాజశేఖర్ 2015 నుంచి 2018 వరకు జరిగిన వివిధ వికలాంగుల క్రీడా పోటీల్లో పాల్గొని అనేక పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో ఆడాలన్న కలతో ముందుకు సాగుతున్న సమయంలో, 2019లో జరిగిన భయంకరమైన ట్రాక్టర్ ప్రమాదం అతని జీవితాన్నే తలకిందులు చేసింది. ఇప్పటికే పోలియోతో బాధపడుతున్న అతనికి అదే కాలుకు మళ్లీ తీవ్ర గాయాలు కావడంతో రెండు చోట్ల ఎముకలు విరిగి రాడ్లు వేయాల్సి వచ్చింది. ఇంతటితో నా ఆట ముగిసిందా? అనే ఆవేదన అతని మనసును కలిచివేసింది. కానీ, ఓటమిని ఒప్పుకోని మనసుతో, నొప్పిని దిగమింగుకుంటూ, మళ్లీ తిరిగి లేచాడు. 2023లో తిరిగి మైదానంలో అడుగుపెట్టిన రాజశేఖర్‌కు మొదట్లో పరాజయాలే ఎదురయ్యాయి. అయినా వెనుతిరగలేదు. కఠినమైన సాధనతో, అచంచలమైన ఆత్మవిశ్వాసంతో 2024లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పారా త్రోబాల్ పోటీల్లో పతకాలు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. పడిలేచిన కిరీటంలా అతని ప్రయాణం మారింది. తమిళనాడులో జరిగిన నాలుగో పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్లో అద్భుత ప్రదర్శన చేయడంతో, శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ కప్ కు భారత జట్టు తరపున ఎంపికయ్యాడు. అక్కడ కూడా తన సత్తా చాటి, దేశానికి సిల్వర్ మెడల్ సాధించి భారత గౌరవాన్ని పెంచాడు. ఈ విజయాలతో ప్రోత్సాహం పొందిన సెలెక్టర్లు, ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు మంకాల రాజశేఖర్‌ను ఎంపిక చేశారు. అయితే, విదేశీ ప్రయాణం, వసతి, శిక్షణ వంటి ఖర్చులకు అవసరమైన నిధులు లేక తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, దాతలు ముందుకొచ్చి సహాయం గూగుల్ పే, ఫోన్ పే ద్వారా 9652178012 చేస్తే, నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ వేదికపై భారత జెండాను మరింత ఎత్తుగా ఎగరవేసి, ఎందరో వికలాంగ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తాడని స్థానికులు, క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## అమీనాబాద్‌లో ఉత్సాహంగా సాగిన ముగ్గుల పోటీలు



చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలో ని అమీనాబాద్ గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల్లో గ్రామంలోని మహిళలు, యువతిలు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ఇచ్చిన అనంతరం. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, గ్రామ సర్పంచ్ రంజిత్ లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళల్లో పోటీ తత్వం ఉండాలని ఆయన అన్నారు. మహిళలను ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా వారన్నారు. మొదటి బహుమతి రూ.3 వేలు కుండే భవాని రెండవ బహుమతి 2 వేలు ఊరుగొండ మన్విత మూడవ బహుమతి రూ.1 వెయ్యి మరియు పాల్గొన్న మహిలందరికి కన్సోలెంట్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ,మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మండల ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్, లింగాపురం గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు మచ్చిక కుమార స్వామి, వార్డు సభ్యులు దయ్యాల రాజు,సింగరబోయిన కుమారస్వామి, ఊరుగొండ సునీత,అర్ష సునీత తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా వివేకనంద జయంతి వేడుకలు

ఖానాపురం, జనవరి 12, ప్రభాతవార్త



ధర్మారావుపేట గ్రామంలో శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మాద్రజు వెంకన్న, ఉప సర్పంచ్ కొనకటి రాజు, భగత్ యూత్ అధ్యక్షులు తక్కెలపల్లి కరుణాకర్ నేత యువజన సంఘం అధ్యక్షుడు కన్నబోయిన చిరంజీవి, లొంక అశోక్, చెట్టే కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాని శ్రీ చైతన్య యూత్ ఉపాధ్యక్షులు జంగిలి చంద్రమొగిలి, సర్పంచ్ మాద్రాజువెంకన్న, ఉప సర్పంచ్ కొనుకటి రాజు పూలమాలవేసి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య యూత్ ఉపాధ్యక్షులు జంగిలి చంద్రమొగిలి, కన్వీనర్ సింగిరెడ్డి విజేందర్, సహాయ కార్యదర్శి గాలి రాజు సభ్యులు అనుముల దామోదర్, బోడ బాలాజీ, వోడపెల్లి సునీల్, వల్లె పవన్ కళ్యాణ్, గోనె మహేష్, కదిర కరుణాకర్, నలుగురి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానందజయంతి



జనగామ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తానందు స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పండుగ హరీష్ ముదిరాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆత్మవిశ్వాసం, దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను బోధించిన మహానుభావుడు అని కొనియాడారు. లేచి నిలబడండి, లక్ష్యాన్ని చేరేవరకు ఆగకండి అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమన్నారు. యువత విద్య, కృషి, నైతిక విలువలతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. యువత స్వామి వివేకానంద ఆలోచనలను జీవితంలో అమలు చేస్తూ, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు ఆకాంక్షించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత తమహక్కుల కోసం చైతన్యవంతులుగా ఉండి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని నాయకులు సూచించారు. బీసీ వర్గాల అభ్యున్నతికోసం బీసీ జేఏసీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మంగంపల్లి రాజు, బీసీ జేఏసీ యువజన అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు నిమ్మల కుమారస్వామి యాదవ్, టిఆర్పి జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి, చంద్రశేఖర్, ప్రమోద్, చిక్కుడు నాగేష్, దాసరి అశోక్, దాసరి క్రాంతి, మంద అశోక్, చాడా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి



జనగామ కల్చరల్, జనవరి 12 ప్రభాతవార్త :

ఏబీవీపీ ఆధ్వర్యంలో 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ మాట్లాడుతూ స్వామి వివేకానందుని మాట ఎందరో యువకులకి మార్గదర్శం అన్నారు. భారతదేశం యొక్క సంస్కృతి ప్రపంచ దేశాలు చాటి చెప్పాడని, అలాగే దేశాన్ని మార్చేది ఈ సమాజాన్ని నడిపేది యువతేనని మాటను వంద సంవత్సరాల క్రితమే ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు వివేకానంద అన్నారు. అలాంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి, యువత అంతా అతని మార్గంలో నడవాలన్నారు. అనంతరం రాష్ట్ర లా ఫోరం కో కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ స్వామి వివేకానంద 12 జనవరి, 1863 సంవత్సరంలో జన్మించారు. ఆధ్యాత్మికతకు అలవాటు పడి శ్రీ రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యులుగా చేరి సందేశం పుచ్చుకునే భారతదేశం యొక్క సంస్కృతి ప్రపంచ దేశాలకు చాటి చెప్పాడన్నారు. యువత చదువుతోపాటు సేవాభావం క్రమశిక్షణ దేశభక్తి అలవర్చుకొని సమాజ నిర్మాణం కోసం ముందు ఉండాలని ఆయన పిలుపునిచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశగాని సాయి, రాహుల్, రాకేష్ పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామాభివృద్ధికోసం కృషి

రఘునాథపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :



గ్రామ ప్రజలందరి సహకారంతో కోడూరు గ్రామ అభివృద్ధికోసం కృషి చేస్తానని గ్రామసర్పంచ్ గోడిశాల లలిత సోమయ్య అన్నారు. సోమ వారం గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద మొదటి గ్రామ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం విడుదల చేసే నిధుల నుండి ప్రధానసమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తామని పలుతీర్మాణాలు చేశారు. గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న వాటర్‌ట్యాంక్‌ను పరిశీలించారు. అధికారులు గుర్తించి కొత్త ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి

నర్మెట, జనవరి 12 ప్రభాతవార్త :

స్వామి వివేకానంద జయంతిని సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి విహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాయకులు వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కీర్తిని కొనియాడారు. భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన వివేకానంద స్వామి యువతకు ఆదర్శప్రాయుడని ఆయన జీవితం ప్రజలకు ఆచరణీయమని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ బత్తుల నరేందర్, బైరగోని క్రాంతి, విహెచ్‌పి మండల అధ్యక్షులు ఎక్కలాదేవి పాండురంగం, ఉపాధ్యక్షులు పగిడిపల్లి నరహరి, కండ కార్యవాహ వంగ రవి, బైరగోని మురళి, ధర్మ జాగరణ మండల సమన్వయకర్త గోవర్ధన్, గీత, గుర్రాల మణెమ్మ, గాలమ్మ, కాటారం ప్రకాష్, కాసెట్టి ఐలయ్య, బిక్షపతి, మాధవరెడ్డి, తాండ్ర వీరారెడ్డి, గోపగోని సతీష్, రాజశేఖర్, శ్రీనివాస్, అనిల్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో నమోదు చేయాలి

**-నిరక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవు**

**-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో నమోదు చేయాలని, నిరక్ష ్యంల్ల వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ హెచ్చరించారు. సోమవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార శాఖ, డిఆర్డీఏ అధికారులు మరియు కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిల్వలు, రవాణా, చెల్లింపుల వ్యవస్థలను ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలన్నారు. రైతులకు ధాన్యం విక్రయానికి సంబంధించి ఎలాంటి ఆలస్యం లేదా అవకతవకలు జరగకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలలో ఆలస్యం జరిగితే రైతులకు చెల్లింపులు ఆలస్యం అవుతాయని, అందువల్ల ప్రతి కొనుగోలు కేంద్రంలో రోజువారీగా డేటా నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, రైతులకు అనుకూల వాతావరణంలో సేవలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు పూర్తి అయిన కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రాములు, డిఆర్డిఓ బాలకృష్ణ, సహకార అధికారి వాలియ నాయక్, కొనుగోలు కేంద్రాలు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన కాళేశ్వరం

**-తులతూగిన ఆలయ ప్రాంగణం..**

**-లక్ష్మీదేవి పట్నంతో మురిసిన భక్తులు..**

**-శివసత్తుల ఆటపాటలతో కోలాహలంగా ఎస్టీ కాలనీ**

**-మొక్కులు చెల్లించుకున్న సర్పంచ్ దంపతులు**

మహదేవపూర్, జనవరి 12, ప్రభాతవార్త



మండలంలోని కాళేశ్వరంలో గల 9వ వార్డు ఎస్టీ కాలనీలో లక్ష్మీదేవి బోనాల ఉత్సవాల సందర్భంగా ఇనుముల వెంకటేష్ పూజారి ఆధ్వర్యంలో భక్తులు ఉత్సాహంగా బోనమెత్తిన కార్యక్రమం ఘనంగా జరిగింది. తూలతుగిన ఆలయ ప్రాంగణంలో లక్ష్మీదేవి పట్నంతో మురిసిన భక్తులు శివసత్తుల ఆటపాటలతో కోలాహలం సృష్టించారు. మొక్కులు చెల్లించుకున్న కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి-వసంత దంపతులు కార్యక్రమానికి హాజరై భక్తి భావంతో పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రధాన పూజారిగా ఇనుముల వెంకటేష్ నిర్వహించారు. ఇనుముల రాకేష్, మంగాయి లక్ష్మణ్, పెద్ది కిరణ్, మంగాయి శ్రీనివాస్, పిట్టల సంపత్, పోలం లక్ష్మయ్య, ఇనుముల రాములు, ఇనుముల కిష్టయ్య తదితర భక్తులు పాల్గొని ఉత్సవ సౌరభాన్ని అందించారు. స్థానిక సర్పంచ్ దంపతులు మొక్కులు చెల్లించిన సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి మహిమలతో నిండిపోయింది, ఎస్టీ కాలనీ వాసులు ఈ ఉత్సవాన్ని గ్రామీణ సంస్కృతి ప్రతిబింబంగా పేర్కొన్నారు. ఈ ఉత్సవం గ్రామంలో ఐక్యత, భక్తి భావాన్ని పెంచుతూ, సంఘటితంగా జరిగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్సవాలు ఆవిర్భావించాలని భక్తులు కోరారు.

## డీసీసీ అధ్యక్షుడు కర్ణాకర్‌ను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

మల్హర్‌రావు, జనవరి 12, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన బట్టు కర్ణాకర్‌ను కేసారపు సురేందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణను జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామకం పార్టీ బలోపేతానికి కీలకమని, కాంగ్రెస్ పార్టీని ప్రజల మధ్యకు మరింత బలంగా తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కొత్త నాయకత్వంలో పార్టీ జిల్లా వ్యాప్తంగా మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తాండ్ర ఆశీర్వాదం, కొలుగురి సంపత్, ఇందారపు రాజు, తాండ్ర శామ్యూల్, మాటూరి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్థంభంపల్లి(పీపీ)లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన

**-గ్రామంలో బ్యాంకింగ్, సైబర్ క్రైమ్‌పై శిక్షణ**

**-పీఎం జీవన జ్యోతి రూ.2లక్షల చెక్‌ను సుడిది పూల నామినీకి అందజేత**

**-మండలంలో డిజిటల్ మోసాలు, భీమా పథకాలపై అవగాహన**

మహముత్తారం, జనవరి 12, ప్రభాతవార్త



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అనుసంధానంతో విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని స్తంభంపల్లె(పీపీ) గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రవి ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూలీలు, రైతులకు పొదుపు దీని ఆవశ్యకత, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్, డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, బ్యాంకింగ్ లావాదేవీలు తదితర అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గ్రామస్థులకు ఆర్థిక సాక్షరత పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. అదే సమయంలో, ఇటీవల మరణించిన సుడిది పూల నామినీ అయిన రాజబోందయ్యకి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం ద్వారా రూ. 2,00,000 చెక్‌ను ఇద్దరు అందజేశారు. ఈ సంఘటన గ్రామస్థులలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించింది. విడ్స్ సంస్థ నిర్వాహకులు కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగిడి కీర్తన, ఉపసర్పంచ్ జనగాం శంకర్, సిఎఫ్ఎల్ కౌన్సిల్స్ బాలకృష్ణ, రాజేష్, నాగరాజు తదితరులు, కూలీలు, మహిళలు మొత్తం 100 మంది పైగా పాల్గొన్నారు.

## సేవా గుణం చాటుకున్న ఉప సర్పంచ్ సుధీర్ కుమార్

మహదేవపూర్, జనవరి 12, ప్రభాతవార్త



ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ ్మదేవరా క్రిష్ట స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎస్టీ కాలనీ 9వ వార్డులో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, రంజిత్ దంపతులు సుమారు 300 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వారికి కాళేశ్వరం ఆదివాసీ నాయక పోడ్ శ్రీ లక్ష్మీ దేవర కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి హాజరై భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## రేపు కాళేశ్వరాలయంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

మహదేవపూర్, జనవరి 12, ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా దేవాలయ ప్రాంగణంలో ఈనెల 14న బుధవారం మధ్యాహ్నం 12గంటలకు మహిళల కోసం 'మకర సంక్రాంతి ముగ్గుల పోటీలు' నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఎస్.మహేష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు తమకు కావలసిన రంగులను స్వయంగా తెచ్చుకోవాలని, గ్రామస్థులు, భక్తులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ యంత్రాంగం కోరింది. పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతాయ బహుమతులు అందజేయబడుతాయన్నారు. వీటితో పాటు పోటీలో పాల్గొన్న మహిళలందరినీ ప్రోత్సహించేందుకు అందరికీ ఔత్సహిక బహుమతులు అందజేయడం జరుగుతుందని ఈఓ వెల్లడించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ వేడుకలో మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ ఐక్యత విశ్వాసాలకు ప్రతీక శ్రీ లక్ష్మీ దేవర

**-ఆలయ కమిటీ సభ్యులకు టీషర్టులు పంపిణీ చేసిన మాడుగుల పవన్ శర్మ**

మహదేవపూర్, జనవరి 12, ప్రభాతవార్త

కాళేశ్వరం ఆదివాసి నాయకపోడు కుల దైవలైన శ్రీలక్ష్మీ ్మ దేవర క్రిష్ట స్వామి బోనాల మహోత్సవ కార్యక్రమం సందర్భంగా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆలయ కమిటీ సభ్యులకు 50 టీ షర్టులను సోమవారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి మాసంలో నాయక పోడులు అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ లక్ష్మీ ్మ దేవర బోనాల జాతరను గ్రామ ప్రజల ఆచారం, ఆదివాసీల సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని వారు తెలిపారు. గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమంలో పాల్గొని తల్లి ఆశీస్సులు పొందాలని అన్నారు. కార్యక్రమంలో పూజారి ఇనుముల వెంకటేష్, ఇనుముల రాకేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి

**-నేటి నుండి జాతర ప్రారంభం**

**-జాతర ఏర్పాట్లకు సర్వం సన్నద్ధం**

**-ఏర్పట్లలో నిమగ్నమైన గ్రామపంచాయతీ**

**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో ఉన్నటువంటి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి భక్తుల పాలిట పెన్నిదిగా నిలిచి భక్తులతో



పూజలందుకుంటున్నాడు. దశాబ్దాల కాలంగా గ్రామంలో ఉన్నటువంటి చెన్నకేశవస్వామి భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ వారి కొంగు బంగారంగా మారాడు. గ్రామంలోని పెద్ద గుట్టలో సుమారు 4వేల సంవత్సరాల క్రితం చెన్నకేశవస్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా వెలిశాడని గ్రామస్తుల విశ్వాసం ఈ క్రమంలో స్వామివారికి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన అభివృద్ధి ప్రధాత స్వర్గీయ దొడ్డ మోహన్‌రావు స్వయంగా కోట్లాది రూపాయలు వెచ్చించి నూతన



ఆలయాన్ని నిర్మింప చేశారు.

-నేటి నుండి జాతర ప్రారంభం...

కాగా ఆలయంలో ఉన్నటువంటి చెన్నకేశస్వామి జాతర నేటి నుండి మూడు రోజుల పాటు జరుగనుంది భోగి పండుగ రోజున గోద కళ్యాణం, గణపతి పూజ, పుణ్యావాచకం స్వామి అభిషేకం, సంక్రాంతి పర్వదినాన మహాజాతర ప్రభబండ్లు తిరగడం జరుగుతుందని, 15న కనుమ పండుగ రోజున స్వామివారి ఊరేగింపు చేయనున్నారు.

-తరళిరానున్న భక్తులు...

కాగా ఈ జాతరకు చెన్నారావుపేట, నెక్కొండ, నర్సంపేట, గూడూరు, తదితర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల వారు సైతం తరళిరానున్నారు. సంక్రాంతి పర్వదినం వేళ బందువులతో జాతరలో సందడి నెలకొననుంది. ముఖ్యంగా గుట్టముందు ఉన్నటువంటి గద్దె వద్ద భక్తులు కొరవితండాలతో కానుకలు చెల్లించుకోనున్నారు. కాగా మూడు రోజుల పాటు కొనసాగే జాతరలో భక్తులకు పూజా వంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతామని ఆలయ పూజారి సముద్రాల సుదర్శణచార్యులు తెలిపారు.

జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు...

-సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి

మూడు రోజుల పాటు కొనసాగనున్న చెన్నకేశవస్వామి జాతరలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి పంచాయతీ కార్యదర్శులు



శ్యాంప్రసాద్‌లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే విద్యుత్ దీప అలంకరణ ఏర్పాటు చేశామని త్రాగునీటి సౌకర్యంతో పాటు దుకాణాల సముదాయాలకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కాగా జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా జాతర ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. నిరంతరం పోలీసుల నిఘాతో పాటు సీసీ కెమెరా ఏర్పాట్లు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు.

# స్వల్పకాలంలోనే మొదలైన మార్పూ..

**-నర్సంపేట నియోజకవర్గం లో మారుతున్నా రాజకీయ సమీకరణలు..**

**-అధికార కాంగ్రెస్ పార్టీని వీడుతున్నా కీలక నేతలు**

**-బిఆర్ఎస్ పార్టీలోకి మొదలైన వలసలు..**

**-హామీల అమలులో విఫలమైనా కాంగ్రెస్ సర్కార్..**

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు మేజర్ గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు వేగంగా



మారుతున్నాయన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులను, మహిళలను, యువకులను, విద్యార్థులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. కేసీఆర్ పాలనలో నేను శాసన సభ్యునిగా శాంతి, సంక్షేమం ,అభివృద్ధితో నర్సంపేట నియోజకవర్గంను ముందు వరుసలో నిలిపానన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించానన్నారు. స్థానిక శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల స్వార్ధ రాజకీయాలతో ప్రజలు పూర్తిగా విసుగు చెందారన్నారు. స్వల్ప కాలంలోనే ప్రజలలో మార్పు మొదలైందన్నారు. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నా, నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ ఛైర్మెన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మెన్, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ బాధ్యులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# వివేకనందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**

ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొంది తన ప్రచారాలతో చైతన్యం చేసిన వివేకనందుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ అన్నారు. వివేకనందుడి జయంతి యువజన దినోత్సవ వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి కూడలిలో వివేకనందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకందుడి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో ప్రయాణించాలన్నారు. ముఖ్యంగా యువత



ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, సొసైటి డైరెక్టర్ చీర అశోక్, సర్పంచ్‌లు ననుమాస కర్ణాకర్, దార రంజిత్, లావుడ్య చందు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు దొంతి శ్రీనివాస్, అలువాల శ్రీనివాస్, కుండె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

-వయోవృద్దుల సంఘం ఆధ్వర్యంలో...

అలాగే వయో వృద్దుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివేకనందుడి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య(కవి), వరంగంటి మల్లయ్య, కృష్ణమూర్తి, నారాయణరెడ్డి, సత్తయ్య, మహేందర్‌రెడ్డి, నర్సయ్య, కొమ్మాలు, గట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసిన తక్కళ్లపల్లి రవీందర్‌రావు

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పదవికి, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ పదవికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తక్కలపల్లి రవీందర్ రావు సోమవారం రాజీనామా చేశారు. వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గత 26 సంవత్సరాలుగా నన్ను ఆదరించి నాకు సహకరించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ పదవులకు కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానన్నారు.

## ఘనంగా సీఎం కప్పర్యాలీ



**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**

యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా నేటి యువత, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఎస్ఐ రాజేష్‌రెడ్డి, ఎంపిడివో వెంకట సాయిశివానంద్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్పు కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారిపై ర్యాలీ చేస్తూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. అంతేగాక ఐక్యతకు చిహ్నంగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు పోటీల్లో పాల్గొని తమ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు కంది శ్వేత, రవి, మైబూసింగ్‌రాథోడ్, చెన్నారావుపేట ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, వెంకటరెడ్డి, తప్పెట రమేష్, ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గొడిశాల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరళిస్తున్న గంజాయి పట్టివేత

**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**

అక్రమంగా గంజాయిని తరళిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు నర్సంపేట ఏపీపీ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం వెల్లడించారు. కొద్ది రోజులుగా గంజాయి అక్రమంగా తరళిస్తున్నామనే సమాచారంతో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే మండలంలోని అక్కల్‌చెడ క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన ప్రదీప్ అనే వ్యక్తి అనుమానస్పదంగా కనిపించాడన్నారు. అతనిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా మూడు కిలోల ఎండు గంజాయి లభించిందన్నారు. చత్తీస్ఘడ్ రాష్ట్రం నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఈ ప్రాంతంలో అమ్మేందుకు యత్నిస్తున్నారన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరళించడం జరిగింద్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

**నల్లబెల్లి, జనవరి 12, ప్రభాతవార్త**


యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు.స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బస్టాండ్ ఆవరణలో స్వామి వివేకానంద విగ్రహానికి వినయ్ గౌడ్ పూలవేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు స్వామి వివేకానంద జయంతి మాటల్లో కాదు ఆలోచనల్లో మార్పు తెచ్చిన గొప్ప మనిషి స్వామి వివేకానంద.బానిసత్వాన్ని భయపడే యువత కాదు బానిసత్వాన్ని చెరిపేసే యువత కావాలన్నాడు.ధర్మం అంటే బలహీనత కాదు సంస్కారం అంటే మోనం కాదు దేశం అంటే మాటలు కాదు త్యాగమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గుర్రపు నరేష్,కోశాధికారి మురికి మనోహర్,మండల నాయకులు వల్లే పర్వాతలు,కొండ్లె రమేష్,ధర్మారం క్రాంతికుమార్,కొనుకటి సుధాకర్ పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## మున్సిపల్ ఎన్నికలకు పూర్తి సన్నద్ధత అవసరం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు ఆదేశాలు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విద్యాసంస్థలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా భూసేకరణ, టెండర్ ప్రక్రియ, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షణ చేసి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్లకు సూచించారు. ఇదే సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ, అవసరమైన సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని తెలిపారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్‌టి బృందాల ఏర్పాటుతో పాటు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా నోడల్ అధికారులను నియమించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాల్గొని, జిల్లాకు ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరైందని, భూమి కేటాయింపు, టెండర్ ప్రక్రియ పూర్తయ్యాయని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి, మున్సిపల్ కమిషనర్ సంపత్ రావు, డీఈఓ సిద్ధార్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పశువుల అక్రమ రవాణాకి పోలీసులు అడ్డుకట్ట

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన వాహన తనిఖీల్లో పోలీసులు పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్నారు. మూడు వేర్వేరు ఘటనల్లో మొత్తం 23 ఎద్దులను స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసులు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న పశువులను గోశాలకు తరలించారు. ఉదయం 4 గంటల సమయంలో గిలీ04గితీ7686 నంబరు గల మహేంద్ర బొలెరో వాహనంలో 8 ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా డ్రైవర్ కనకం నరేశ్ (35), బంజారుపల్లి, ములుగును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహన యజమాని తప్పట్ల రఘుపతి, పశువుల యజమాని తప్పట్ల నవదీప్గా గుర్తించారు. ఉదయం 5.30 గంటలకు గిలీ25గి4364 నంబరు గల అశోక్ లేలాండ్ దోస్త్ వాన్లో 5 ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా డ్రైవర్ లోడే జగదీష్ (20), కోమటిపల్లి, మంగపేటను



పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుకున్నారు. వాహన యజమాని పళ్ల రాంబాబు (రామన్నగూడెం, ఏటూరు నాగారం) గా పోలీసులు తెలిపారు. ఉదయం 7 గంటల సమయంలో గిలీ15గిని 1717 నంబరు గల బొలోరు వాహనంలో 10 ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా డ్రైవర్ భూక్యా శంకర్ (19), కొమ్మల, గీసుకొండను అదుపులోకి తీసుకున్నారు. వాహన యజమాని మేడిశెట్టి శరత్ (28), పశువుల యజమాని సాయిలి క్రాంతి (32)గా గుర్తించారు. ఈ వాహన తనిఖీల్లో ములుగు ఎస్‌హెచ్ఓ సిహెచ్. వెంకటేశ్వరరావు, ఎస్ఐ చంద్రశేఖర్,

## డీఎస్పీ ప్రవీణ్‌ను సన్మానించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన డి.పి. ప్రవీణ్, గ్రూప్-1 పరీక్షల్లో డీఎస్పీగా ఎంపికై ప్రస్తుతం శిక్షణ పొందు తున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిశారు. డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్‌ను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించి అభినందించారు. అనేక అవరోధాలు, కష్టాలను అధిగమించి కఠినమైన పోటీ పరీక్షలో విజయం సాధించిన



ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత విద్యలో, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, తాను ఏటూరునాగారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే సమయంలో సీతక్క తరచుగా తమ పాఠశాలను సందర్శించేవారని, ఆ సందర్భాల్లో ఆమె చెప్పిన మాటలు తనకు ఎంతో ప్రేరణనిచ్చాయని పేర్కొన్నారు. ఆ ప్రోత్సాహమే తనను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని ఆయన అన్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మునిగాల వెంకటేశ్వర్లు శ్రీలత దంపతుల సహకారం.

**మంగపేట జనవరి12, ప్రభాతవార్త.** మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామంలోని కొంత మంది వృద్ధులు, ఏఆధారం లేని అభాగ్యులకు మునిగాలా వెంకటేశ్వర్లు దంపతులు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యంగా భావించి తమకు తోచినటువంటి సహాయం అందిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు సహకరిస్తే మా ట్రస్ట్ ధ్వారా అనేక కార్యక్రమాలు, సహాయసహకారాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, ప్రచార కార్యదర్శి గగ్గురి మహేష్, పాల్గొన్నారు.



## బండారుపల్లిలో ప్రీస్కూల్ మెటీరియల్ పంపిణీ.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు ప్రాజెక్టు పరిధిలోని మల్లంపల్లి సెక్టార్ బండారుపల్లి అంగన్వాడి కేంద్రంలో ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు ప్రీస్కూల్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు కమరున్నిస, రమాదేవి, సరస్వతి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపితే భాషా, మానసిక, శారీరక అభివృద్ధి సమగ్రంగా జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి టీచర్లు పిల్లలకు అన్ని విధాలుగా నేర్పుతారని పేర్కొన్నారు. ప్రథం ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్లు డి. నాగేశ్వరరావు, రాజేశ్వరి మాట్లాడుతూ, ప్లే మెటీరియల్ ద్వారా పిల్లలలో అభివృద్ధి మరింత మెరుగవుతుందని, శారీరక వికాసానికి ఆటలు కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం సంక్రాంతి శుభాకాంక్షలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



ప్రభుత్వం నుంచి ఉచితంగా విద్యుత్ పొందుతున్న వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పంపిన సందేశ లేఖలను విద్యుత్ శాఖ ఎస్ఈ ఆనందం చేతులమీదుగా ములుగు జిల్లాలో వినియోగదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నంబర్‌తో వ్యక్తిగతంగా రూపొందించిన ఈ లేఖలను జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి పంపిణీ చేస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్న 40,855 మంది లబ్ధిదారులు, అలాగే వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు 25,427 మందికి ఈ లేఖలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులు విద్యుత్ శాఖ మధ్య అనుసంధానం మరింత బలపడుతుందని, భవిష్యత్తులో సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు విద్యుత్ శాఖ డీఈ పులుసం నాగేశ్వరరావు, ఎస్ఏఓ రాజ్ కుమార్, ఏఈ రవి, లైన్ ఇన్స్పెక్టర్ జహీర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగులో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ప్రణమ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి తులా రవి, రెడ్ క్రాస్ సంస్థ ములుగు జిల్లా ప్రతినిధులు, జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఈ డే కేర్ సెంటర్‌ను నిర్వహించ నున్నారు. వయోవృద్ధుల వినోదం, ఉల్లాసం, క్రీడా కార్యక్రమాల కోసం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ప్రభుత్వ సెలవులు మినహా, కేంద్రం అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.

## నూతన ఎస్సైని కలిసిన రాఘవపట్నం సర్పంచ్

**గోవిందరావు పేట ప్రభాతవార్త.** పసర పోలీస్ స్టేషన్ నందు కొత్తగా విధుల్లోకి చేరిన ఎస్సై తాజుద్దీన్ ను సోమవారం రాఘవ పట్నం సర్పంచ్ రామ్మో హన్ కలవడం జరిగింది. అనంతరం ఎస్సై తాజుద్దీన్ ని శాలువాతో సర్పంచ్ రామ్మోహన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంటా సుదీర్, నరసింహ, జాకీర్, షరీఫ్, కమలాకర్, మొగిలి, రంగారావు తదితరులు పాల్గొన్నారు



# కేన్ వృక్ష సంపదకు దుండగుల నిప్పు

దాదాపు రెండు ఎకరాల వృక్ష సంపదకు నష్టం జీవవైవిద్యానికి భారీ నష్టం కేన్‌ను కాపాడడంలో అటవీశాఖ నిరాసక్త







**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** రామప్ప గుడి అతి దగ్గరలో పాలంపేట గ్రామ శివారులో ఉన్న అరుదైన కేన్ రక్షిత ప్రాంతానికి ఈ రోజు ఉదయం గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారు. దీంతో కేన్ రక్షిత ప్రాంతం మొత్తం మంటలతో దట్టమైన పొగ కమ్ముకోవడంతో అటుగా వెళ్లిన గ్రామస్తులు జర్నలిస్టులు ఫారెస్ట్ అధికారులకు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది ఫారెస్ట్ అధికారులు వచ్చి మంటలను ఆర్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దాదాపు 20 ఎకరాల పాటు ఇప్పటికే అన్యాక్రాంతమైన జీవవైవిద్య ప్రాంతం మిగిలిన దాన్ని కూడా ఏదో రకంగా నాశనం చేసి అట్టి భూమిని సాగు కోసం ఆక్రమించుకోవాలని దుండగులు ఆలోచనలో ఉన్న ఉన్నారనేది నిజం . గతంలో 65 ఎకరాలపాటు ఉన్న కేన్ వృక్ష సంపద సగానికి పైగా ఆక్రమణలకు గురైంది. కేన్ వృక్ష సంపద రెండు తెలుగు రాష్ట్రాలలో కేవలం పాలంపేట గ్రామ శివారులో దాదాపు 65 ఎకరాల పాటు ఉన్న కేన్ వృక్షాలు రోజురోజుకు తరిగిపోతూనే ఉంది. ఇంతటి అరుదైన వృక్ష సంపదను కాపాడుకోవడంలో అధికారులు వివక్షత చూపడం తో చాలా ఎకరాలు అన్యాక్రాంత మవుతున్నాయి కేన్ రక్షిత ప్రాంతానికి నిప్పు పెట్టడం అనేది ఆకతాయిల పని కాదని, కొంత మంది సమూహంగా ఏర్పడి కావాలని చేసిన పని అని వృక్ష శాస్త్రవేత్త, కేన్ మ్యాన్ అఫ్ తెలంగాణ డా. సుతారి సతీష్ తెలిపారు. ఏదో కాకతాలీయంగా చేస్తే ఏదో ఒకవైపు చిన్నగా మంటలు వచ్చేవి కానీ, కావాలని ప్రధానమైన కేన్ గుంపు కు చాలా చోట్ల ఒకేసారి నిప్పు అంటించడం వలన, ఒకేసారి మంటలు ఉవ్వెత్తున, చాలా తీవ్రత తో చెలరేగడం జరిగింది అని తెలిపారు. ఫలితంగా ప్రశాంతమైన, అత్యంత వైవిధ్యభరిత ప్రాంతంలో ఆవాసం ఏర్పరుచుకున్న జీవరాశులలో (కీటకాలు, పాములు, ఉభయచరాలు, నత్తలు, పక్షులు, గబ్బిలాలు, మిగతా జలచరాలు), వేగంగా చలనం లేనివి ఈ రోజు జరిగిన మంటలకు ఆహుతై ఉంటాయని వాపోయారు. ఈ కేన్ రక్షిత ప్రాంతంలో సుమారు 125 జాతుల మొక్కలున్నాయని, వాటిలో చాలా అరుదైన మందు మొక్కలు ఉన్నాయని, నేటి మంటల వేడికి అవి దహించుకపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అంతేకాక నేటి మంటల తీవ్రత వల్ల కేన్ మొక్కలు చాలా వరకు దహించుకపోయాయని, అవి కొమ్ముల ద్వారా మళ్ళీ వృద్ధి చెందడానికి సంవత్సరాల సమయం పడుతుందని తెలిపారు. మరింత నష్టం జరుగకుండా కృషి చేసిన ప్రజలకు, మీడియా ప్రతినిధులకు, ఫైర్, అటవీ సిబ్బంది కి ధన్యవాదాలు.మరొక్కసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా, ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, దోషులపై నాన్ బెయిలెబుల్ కేసులు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డా. సుతారి సతీష్ డిమాండ్ చేశారు.

# ఏటూర్‌నాగారం వార్త

## శాంతినగర్ గుత్తికోయ గూడెంలో దుస్తులు పంపిణీ



**మంగపేట జనవరి12, ప్రభాత వార్త.** రెడ్ క్రాస్ సొసైటీ అధ్యర్యంలో మంగపేట మండలం మంగపేట గ్రామ పంచాయితీ పరిధిలో గల శాంతి నగర్ గొత్తి కోయగూడెంలో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సంస్థ వారు సోమవారం దుస్తుల పంపిణీ కార్ర్యమం నిర్వహించారు. తెలంగా ణరాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ ఆదేశాలతో ములుగు జిల్లా పాలనాధికారి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు దివాకర టియస్ సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఆభయ ఫౌండేషన్ వారు అందించిన దుస్తులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ములుగు జిల్లా పాలక మండలి సభ్యులు కళ్ళేబోయిన సురేష్ ముస్కు గోవర్ధన్ రెడ్డి అభయ ఫౌండేషన్ వారు 20 కుటుంబాలకు పంపించిన కుర్తాలు పిన్నోస్ బ్లౌజ్ లు బ్లాంకెట్స్ నెక్కర్స్ పైజామాలు ట్రవుసెస్ షర్ట్స్ తదితర రకాల దుస్తులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి గాగ్గురి మహేష్ రామరాజు కళ్ళేబోయిన రవి వావిలాల రవితేజ వావిలాల కిషోర్ కుమార్ గొత్తి కోయ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## యునైటెడ్ వే ఎన్జీవో సహకారంతో నూతన వాటర్ ప్లాంట్ పనులు ప్రారంభం



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** సోమవారం నాడు గోవిందరావుపేట మండలంలోని గాంధీనగర్ గ్రామంలో యునైటెడ్ వె హైదరాబాద్ అనే ఎన్జీవో సహకారంతో, గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల మాట్లాడుతూ, గ్రామంలో మినరల్ వాటర్ కోసం సుమారు నాలుగు కిలోమీటర్లు పక్క ఊర్లకు వెళ్లి తెచ్చుకుని పరిస్థితి ఉండేదని ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణంతో సమస్య పరిష్కారమై తక్కువ ధరకే మంచినీళ్లు అందించడానికి ముందుకు వచ్చిన యునైటెడ్ వే హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ రాములు కి కృతజ్ఞతలు తెలియజేశారు.వాటర్ ప్లాంట్ మంజూరు కావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కు గాంధీనగరం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్,పంచాయతీ కార్యదర్శి భారతి,వార్డు సభ్యులు, కూరాకుల సురేష్,లాకావత్ ఈర్య,భూక్య మంజుల రవి,రామావత్ సంధ్య బిక్షపతి,గ్రామ పెద్దలు గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరమండల్ గ్రోమోర్ కంపెనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త ;** కోరమండల్ గ్రోమోర్ కంపెనీ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.కంపెనీ ఉత్పత్తులను మహిళలు అందమైన ముగ్గుల రూపంలో ప్రదర్శించారు.ముఖ్య అతిథి గా హాజరైన సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ విజేతలు అయినా వినీత,నవత,దివ్య లకు బహుమతులు అందించారు.పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు కంపెనీ ప్రతినిధులు అందించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్లు హుస్సేన్ బాషా,బిక్షపతి,ఫీల్డ్ స్టాఫ్ దిలీప్,గఫర్,ఆగ్రోస్ రైతు సేవా కేంద్ర నిర్వాహకులు రెడ్డి పవన్,రెడ్డి శంకర్ పాల్గొన్నారు

# శ్రీరామాలయంలో వైభవంగా గోదాదేవికి సారె సమర్పణ

పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ మహిళలు, భక్తులు గ్రామం అంతా భక్తి మయం.





**మంగపేట జనవరి12, ప్రభాతవార్త.** పవిత్ర ధనుర్మాసం నెలలో సోమవారం మంగపేట మండలం కమలాపురంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా శ్రీ గోదారంగ నాయక మహిళా కమిటీ ఆధ్వర్యంలో గోదాదేవికి సారె సమర్పణ సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, అర్చకులు ప్రతాపురం వంశీకుమారా చార్యులు ఆధ్వర్యంలో ఉదయం గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమలాపురం పాతఊరు లోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం నుండి మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున వారు తీసుకువచ్చిన సరెను ఊరేగింపుగా ఆటో స్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ నుండి రామాలయానికి మేళాలు, డప్పు చెప్పుల్లు తో శ్రీ వెంకటేస్వర స్వామి నామ స్మరణ మారు మ్రాగింది. అక్కనుండి రామాలయానికి మహిళలు చేరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం పసుపు కుంకుమ, వడిబియ్యం పూలు, పండ్లు, గాజులు, నూతన వస్త్రాలతో వివిధ రకాల స్వీట్లు, వివిధ రకాల పరిమళ ద్రవ్యాలు, అలంకార సామాగ్రిని గోదాదేవి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, అర్చకులు ప్రతాపురం వంశీకుమారా చార్యులు తిరుప్పావై చదివి వినిపించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీ రంగనాథుడిని పెళ్లాడాలని తపించిన గోదాదేవి భక్తికి ప్రతీకగా గోదాదేవికి సారెను సమర్పించి, తమ కుటుంబాల కోసం గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అమ్మ వారి ఆశీస్సులు కోరుకోవడం కోసం విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.ఈ కార్యక్రమం లో పెద్దఎత్తున మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రామప్ప హుండీ ఆదాయం 2,72,000

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : సుప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప )దేవస్థానం యొక్క హుండీ లను సోమవారం రోజున ఉదయం 11:00 లకు సదరు దేవస్థానం నందు హుండీలను తెరిచి లెక్కించారు. సహాయక కమిషనర్ కార్యాలయం సూపరిండెంట్ కె. కుమారస్వామి సమక్షంలో విప్పి లెక్కించగా నోట్లు 6,10,530:00 నాణెములు 61,424మొత్తం 6,71,954:00వచ్చినవని కార్య నిర్వహణ అధికారి బిల్లా శ్రీనివాస్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గిరి బాబు, పాలంపేట గ్రామ సర్పంచ్ చల్లకొండ రాజు అర్చకులు హరీష్ శర్మ ఉమా శంకర్,పోలీస్ సిబ్బంది, శ్రీ వల్లి సేవ సమితి సభ్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



# మల్లన్న జాతరకు పోయేద్దామా

**ముస్తాబైన ఐనవోలు దేవస్థానం**

**నేడు ధ్వజరోహణంతో ఉత్సవాలు ప్రారంభం**

**ఐనవోలు,ప్రభాతవార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండో పెద్ద జాతరగా పేరొంది ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటిగా విరజిల్లిన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది.ప్రతి ఏడాది మకర సంక్రాంతికి ముందు ఉ త్సవాలు ప్రారంభమై ఉగాది వరకు అత్యంత వైభవంగా కొనసాగుతూ ఉండడం ఈ ఆల య విశిష్టత.నేడు ధ్వజరోహణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రా రంభం కాగా 14న భోగి పర్వ దినం,15న మకర సంక్రాంతి ఈ మూడు రోజుల్లో రాష్ట్ర న లుమూలల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వా రిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.ఇప్పటికే భక్తుల సౌకర్యార్థం కోసం ఎ లాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం ఏ ర్పాట్లలో నిమగ్నమయ్యారు.కాగా ఆలయ ఆవరణంలో దాతల సహకారంతో నిర్మించిన మల్లన్న సదన్ 14 రూములు,విశాలమైన రేకుల షెడ్డు,4 చో ట్ల 40 శాశ్వత మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయి.

**వైద్య సేవలు..**

. డిఎం అండ్ హెచ్ఓ ఆధ్వ ర్యంలో మెడికల్ ఆఫీసర్ శ్యాం ప్రసాద్ తో పాటు ఇద్దరు డా క్టర్లు,సూపర్వైజర్లు, ఏఎ న్ఎ మ్ లు,నర్సులు,ఆశ



వర్క ర్లు,వైద్య సిబ్బంది మూడు షిఫ్టుల వారిగా నిరంతరం అం దుబాటులో ఉండి 24 గంటల వైద్య సేవలు అందించను న్నారు.రెండు 108 వాహనా లు అందుబాటులో ఉండను న్నాయి.

**పోలీస్ సేవలు...**

పోలీస్ కమాండ్ కంట్రోల్ రూ మ్ ద్వారా బందోబస్తును పర్య వేక్షి ంచనున్నారు.పార్కింగ్ స్థ లాలను ఖరారు చేసి రూట్ మ్యాప్ లను విడుదల చేశారు.ప్రధాన రోడ్లపై చెక్ పో స్టులను సిద్ధం చేశారు.170 సి సి కెమెరాలు,నిఘా బృందా లు,షీ టీమ్ లు పని చేయను న్నాయి.ఈస్ట్ జోన్ డిసిపి అంకి త్ కుమార్,మామునూర్ ఏసిపి వెంకటేష్,పర్వతగిరి సీఐ రాజగోపాల్,ఎస్సై పస్తం శ్రీనివాస్ నేతృత్వంలో సుమారు 400 మంది పోలీస్ సిబ్బంది విధు లు నిర్వహించనున్నారు.

# బిఆర్ఎస్ హయాంలో ఆసరా

**.!కాంగ్రెస్ పాలనలో అభయహస్తం**

**( పరకాల ప్రభాత వార్త**

)గతంలో 60 సంవత్సరాలు నిండిన వయోవృద్దులకు, తదితర అర్హులకు పింఛన్ సరుపాయం అప్పటి పాలకులు కల్పించారు.అది ప్రస్తుతకాలం నాటికి కొనసాగుతూ వస్తోంది. అలాంటి పాలనా కాలంలో పాలకులు మారినప్పుడల్లా కొత్త పథకాలకు రూపకల్పన కూడా జరుగుతూ వస్తోంది. అలాంటిది బిఆర్ఎస్ పాలనలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 60 ఏళ్ళ వయస్సు పరిమితిని తగ్గించి 67 సంవత్సరాలకే పింఛన్ అని దరఖాస్తులు చేసుకోవాలని ప్రగల్బాల ప్రకటన చేసింది. దాంతో అర్హులైన 57 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు సమర్పణకు పూనుకోగా ఒక్కోక్కరు మూడు సెట్లు దరఖాస్తులని నిబంధన. ఖర్చును వెనుకాడకుండా మూడు సెట్లతో దరఖాస్తులు సమర్పించారు. తీసుకోవడం వరకే మాత్రమే తంతు ముగిసింది. ఆ తర్వాత ఎన్నికల్లో ఉనికిని కోల్పోయిందని పరకాల ప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి అభయహస్తం పథకం కింద వృద్దులకు, ఇతరులకు పింఛన్ లు మంజూరు చేస్తామని ప్రజాపాలనలో దరఖాస్తులు సేకరించింది. వారిలో ఎక్కువ శాతం బాధితులు నిరుద్యోగులే ఉండడం గమనార్హం. రెండేళ్ళు కావస్తున్న కొత్త పింఛన్ ల ఊసే లేకుండా పోయింది. అర్హులైన నిరుపేదలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆసరా పింఛన్ లు అందకపోవడంతో నిరుద్యోగ ఉద్యోగులైన వృద్ధులు, యువత దానిని సహించలేకపోయారు. సరైన సమాధానంతో బదులు ఇచ్చారని నాడు అందరూ అనుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమంలో నిరుద్యోగ భృతి, వృద్ధాప్య పింఛన్, పింఛన్ లు కూడా అందిస్తామని హామీల వర్షంతో అర్హులందరూ తడిసి ముద్దయ్యారు. తడిసిన ఒళ్ళుతో వెళ్ళి ఏకపక్షంగా ఓట్లు గుద్దేశారు. ఒడ్డు దాటే దాకా ఓడ మల్లన్న ఒడ్డు దాటాకా బోడ మల్లన్నా అన్నచందంగా కొత్త పింఛన్ దారుల పరిస్థితి నెలకొందని పలువురు రాజకీయ విజ్ఞులు అభిప్రాయాలు వ్యక్తం చేయడం గమనార్హం. పింఛన్ కోసం మరో ప్రభుత్వ పాలన దాకా నిరీక్షి ంచాల్సిందేనా? అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# ది బజరంగ్ ఫౌండేషన్ "ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ప్రభాతవార్త సుబేదారి**



:హనుమకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీ శ్రీ లక్ష్మీ ౖ గణపతి దేవస్థానంలో సోమవారం రోజు ఉదయం బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులతో అలరించారు ఈ ముగ్గుల పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు ఈ కార్యక్రమంలో ది బజరంగ్ ఫౌండేషన్ ఫౌండర్ రాజా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ "ది బజరంగ్ ఫౌండేషన్ "యొక్క మోటో "కలిసి పని చేద్దాం కలిసి ఎదుగుదాం "అనే నినాదంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు .కనుమరుగవుతున్న మన సంస్కృతి సాంప్రదాయాలను పెంచే విధంగా మా ఫౌండేషన్ యొక్క కార్యక్రమాలు ఉంటాయని రాజా విక్రమ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరించిన మహిళా మణులకు ఎక్సైజ్ కాలనీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కాలనీ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి ప్రధాన కార్యదర్శి భాను ప్రసాద్ 59 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపక్ రెడ్డి తోపాటు కాలనీవాసులు బజరంగ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# 26 డివిజన్‌లలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**జనవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం-పార్టీ రెండు కళ్ల సిద్ధాంతాన్ని అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం, కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండ డీసీసీ భవన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పార్టీ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులకు కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య గారు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, గత రెండేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరంగా అమలు చేస్తూ ప్రజల మధ్య ఉంటున్నామని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 26 డివిజన్‌లలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతి డివిజన్ నాయకుడు తన పరిధిలోని దేవాలయాలు, మసీదులు, సంఘాలు, కమిటీలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ నెలలో ప్రతి డివిజన్‌లో ఒక రోజు చొప్పున పర్యటన చేపడతానని తెలిపారు. ఎవరు కష్టపడి పనిచేస్తారో,



ప్రజల్లో ఉంటారో వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కుల, జనాభా ప్రాతిపదికన టికెట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. గత ఎన్నికల్లో ప్రతి బూత్ వారీగా వచ్చిన ఓట్ల వివరాల జాబితాను నాయకులు దగ్గర పెట్టుకోవాలని, స్లం ఏరియాల్లో ఉన్న సమస్యలను ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించారు. డివిజన్‌లో అధికారులతో పర్యటించినప్పుడు ఇప్పటికే జరిగిన పనులు, ఇంకా చేయాల్సిన పనులపై స్పష్టంగా వివరించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, ఆర్టిఏ సభ్యులు పల్లకొండ సతీష్, జిల్లా అనుబంధ సంఘాల చైర్మన్లు బంక సరళ, విక్రమ్, రాజ్ కుమార్, శ్రవణ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి12 రాయపర్తి**

మండల కేంద్రంలో రైతుకు వేదిక వద్ద పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వార్త క్యాలెండర్ ని ఆవిష్కరించారు మీడియా నికార సైన వార్తలు రాస్తూ ప్రజలలో గుర్తింపు పొందాలని, ప్రభుత్వ యొక్క సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలని ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో, వార్త రాయపర్తి మండల రిపోర్టర్ సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్, రాయపర్తి గ్రామ సర్పంచ్ గ్యారేసహేంద్ర బిక్షపతి, ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కొండూరు గ్రామ సర్పంచ్ రాయిని యాకయ్య, చిత్రం తండా సర్పంచ్6 గుగులోత్ స్వప్న విజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమాచార్యులు, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఆకుల సురేంద్రరావు, బిల్లా సుధీర్ రెడ్డి, చెవ్వు కాశీనాథం, కొండూరు గ్రామపట్ట అధ్యక్షులు గిరిగాని రాజు, వార్డ్ మెంబర్ రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**ᐨజనవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్నిపశ్చిమ నియోజవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా దాస్యం విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ యువతలో స్ఫూర్తిని నింపిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు.భారత దేశ హైందవ ధర్మాన్ని, భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త అని అన్నారు.మనిషికి వ్యక్తిత్వ వికాసాన్ని, సామాజిక బాధ్యతలను తన ఆచరణల ద్వారా బోధించిన మహనీయుడు స్వామి వివేకానంద అని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నం మధు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు దూలం వెంకన్న, జానకీ రాములు, సల్వాజీ రవీందర్ రావు, కోటేశ్వర్ రావు, ఖలీల్, మూటిక రాజు యాదవ్, బోడ దశరథం, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి లోహితా రాజు, సౌరం రఘు, ఆదిత్య యాదవ్, రాజ్ కుమార్, అనిల్, ఉదయ్, అభి తదితరులు పాల్గొన్నారు.




# గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం.

**పశువైద్యాధికారి డాక్టర్ సునీల్.**

**శాయంపేట,జనవరి 12, (ప్రభాతవార్త)**

లింగ నిర్ధారిత వీర్యంతో కృతిమ గర్భాదరణ చేయడం వల్ల మేలు జాతి ఆడ దూడలు వృద్ధి చెందుతాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు.ఈ మేరకు సోమవారం జిల్లా పశుగాణభివృద్ధి,పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో మండలంలోని మైలారం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ నూనె దివ్య తిరుపతి ప్రారంభించారు.ఈ శిబిరానికి డాక్టర్ సునీల్ హాజరై 48 పశువులకు గర్భాదరణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం గోపాలమిత్ర సేవలను రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపెర్వైసోర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రులు సుదర్శన్,రంజిత్,సతీష్ ప్రజ్వల్ ప్రతినిధులు అమరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.



# అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకే డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలి

## టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్

**వరంగల్ సిటి జనవరి12 ప్రభాతవార్త**



దేశాయిపేట లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను హనుమకొండ రాంనగర్ లోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం దేశాయిపేట లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను జర్నలిస్టులకు కేటాయిస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ దంపతులు ప్రకటించడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ స్వాగతిస్తుందని తెలిపారు. కానీ ఈ కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కువ మంది జర్నలిస్టులు బీపీఎల్ పరిధిలో ఉన్నవారేననిచెప్పారు. వీరు కొన్నేళ్ళుగా జర్నలిజం వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తూ వృత్తి ధర్మాన్ని నెరవేర్చుతున్నారని పేర్కొన్నారు. గత 10 ఏండ్లుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు గత బి.ఆర్.యస్. ప్రభుత్వం అర్హులైన చాలా మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చినప్పటినుంచి కొత్త అక్రిడేషన్ కార్డులను జారీ చేయలేదని, ఈ కారణాల వల్ల వృత్తిలోరానిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులకు నోచుకోలేదని తెలిపారు. కావున ఈ అంశాన్ని పరిశీలించి లబ్దిదారుల ఎంపికలో సముచితమైన నిర్ణయం తీసుకొని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఈర్ల సురేందర్, జిల్లా నాయకుడుగుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండలో సీఎం కప్ ర్యాలీ నిర్వహణ

**గీసుగొండ ప్రభాతవార్త**



గీసుగొండ మండల కేంద్రంలో చీఫ్ మినిస్టర్ కప్-2025-26 (2వ ఎడిషన్) కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు కొనసాగిన ఈ ర్యాలీ యువతలో క్రీడల పట్ల ఉత్సాహాన్ని పెంపొందించింది. ఈ కార్యక్రమంలో గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, తహసిల్దార్ ఎం.డి. రియాజుద్దిన్, ఎంపీవో పాక శ్రీనివాస్, సూపరింటెండెంట్ కమలాకర్, ఉప సర్పంచ్ కోట ప్రమోద్, సీనియర్ అసిస్టెంట్ షాజహాన్, పంచాయితీ కార్యదర్శి పోలు రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గీసుకొండ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం లభిస్తే యువతలోని ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. సీఎం కప్ వంటి క్రీడా పోటీలు యువతకు మంచి వేదికగా మారుతున్నాయని పేర్కొన్నారు. గీసుగొండ మండలంలో క్రీడల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి, క్రీడాకారుల ప్రోత్సాహానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. క్రీడలు క్రమశిక్షణ, ఆరోగ్యం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. తహసిల్దార్ ఎం.డి. రియాజుద్దిన్ మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయికి క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు. ప్రముఖుల పాల్గొనడంతో సాగిన ఈ ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# హిందూ వాహిని ఆవిర్భావ వేడుకలు

**వరంగల్ సిటీ జనవరి 12 ప్రభాతవార్త**



హిందూ వాహిని వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక కరీంబాద్ లోని హిందూ వాహిని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందు వాహిని వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగోల్ల చత్రపతి శివాజీ ఆధ్వర్యంలో హిందు వాహిని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో హిందువుగా జీవించడం హిందువుగానే మరణించడం హిందూ సంస్కృతి సాంప్రదాయం పాటించడం కంటే గొప్ప విషయం మరొకటి లేదని అన్నారు. హిందుత్వం అనేది ఒక మతం కాదని అదొక జీవన విధానమని హిందూ ఆచారాలను పాటించిన వాడు తన జీవితంలో విజయాలను సాధిస్తాడని తెలియ జేశారు. హిందువుల జోలికి హిందూ ఆలయాల జోలికి ఎవరైనా వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ క్షేత్రాల ప్రముఖులు స్థానిక కార్పొరేటర్ రవి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కుసుమ సతీష్, హిందూ వాహిని ప్రవీణ్ జాదవ్, సాగర్, బీజేపీ నాయకులు మాచర్ల దీన్ దయాల్, బైరి నాగరాజు, హిందూ వాహిని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని బోధనలే నేటి యువతకు ఆదర్శం

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొడిమాల శ్రీనివాసరావు

**వరంగల్ సిటీ జనవరి 12 ప్రభాతవార్త**



జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్వామి వివేకానంద 164వ జన్మదిన వేడుకలను ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం కళాశాల నుండి పాపాయిపేట్ చమన్ లోని వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 1893 సెప్టెంబర్ 11న జరిగిన "ప్రపంచ మత సదస్సులో" స్వామి వివేకానంద వివిధ దేశాల మత ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. ఆనాడు ప్రియమైన అన్నలారా అక్కల్లారా అని సంబోధిస్తూ చేసిన ప్రసంగం సభికులను ఎంతో ఉత్సాహం ఆనందపరిచిందని గుర్తు చేశారు. హిందూమత గొప్పతనాన్ని విశ్వ మానవులంతా ఒకే కుటుంబమని అదే వసుదైక కుటుంబమని, యువకుల కోసం తన ప్రసంగాల ద్వారా యువతను ఉత్తేజపరిచి ఆదర్శప్రాయుడిగా నిలిచాడనీ అన్నారు. ప్రసంగాలు బోధనల ద్వారా యువతలో ఆత్మస్థైర్యం పెంపొందించి వారిలోని ప్రతిభను వెలికి తీసి దృఢ సంకల్పంతో లక్ష్యం వైపు దూసుకు వెళ్లి లక్ష్యాన్ని, విజయం సాధించి దేశానికి దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ అధ్యాపకుడు నాగ శ్రీనివాస్, భాస్కర్ ,పరేష్ కుమార్, సీనియర్ వాలంటీర్ సాకేత్, పూర్ణ చారి, సాయి ,హర్షిత్, రోహిత్, శ్రీధర్, దుర్గ, నీరజ్, రుత్విక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ మహిళ క్రికెట్ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 12 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీలో మహిళా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ మహిళా క్రికెట్ సెలక్షన్స్ కు కేయూ పరిధిలోని ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల వివిధ కళాశాలల నుంచి సుమారు 40మంది మహిళా క్రికెట్ క్రీడాకారిణులు పాల్గొన్నారు. ఈ సెలక్షన్స్‌ను స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య ప్రారంభించారు. కేయూ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో ఈ క్రికెట్ సెలక్షన్స్ నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులు కాకతీయ విశ్వవిద్యాలయం తరఫున చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో నిర్వహించనున్న మహిళా సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు.






# స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎన్. శృతి హర్షిత

**గీసుగొండ ప్రభాతవార్త**



జాతీయ ఉత్తమ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లికి ట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎన్. శృతి హర్షిత తమ గ్రామపంచాయతీ సాధించడం ఎలా? పంచాయతీ కార్యదర్శి విధులు, బాధ్యతలు అనే అంశం మీద ట్రైనింగ్ లో భాగంగా రావడం జరిగింది. అదేవిధంగా గంగదేపల్లి లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుసం స్వరూప, ఉప సర్పంచ్ మేడిద ప్రశాంత్ , వార్డు మెంబర్లు ఏర్పాటు చేసుకున్న సాధారణ గ్రామసభలో పాల్గొని గ్రామ సభ యొక్క ఉద్దేశాన్ని, జరిగే విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలుసుకోవడం జరిగింది.. ఈరోజు వివేకానందుని జయంతిని పురస్కరించుకొని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.. ట్రైనీ ఐఏఎస్ ఎన్. శృతి హర్షిత మాట్లాడుతూ వారం రోజుల ట్రైనింగ్ లో భాగంగా తను గంగదేవిపల్లి గ్రామానికి విచ్చేసినట్టు ఈ ట్రైనింగ్ లో కార్యదర్శి యొక్క విధులను, బాధ్యతలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, గ్రామస్థాయిలో జరుగుతున్నటువంటి అన్ని అంశాలను నేర్చుకోవడానికి ఇక్కడికి రావడం జరిగిందని తెలియజేస్తూ ట్రైనింగ్ లో భాగంగా ఇలాంటి ప్రఖ్యాతిగాంచిన ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లి గ్రామంనకు రావడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి కడగండ్ల కన్యాకుమారి, వివిధ స్థాయి అధికారులు ఏపియం. ఈశ్వర్ ,సి సి బొజ్జ. సురేశ్ వెటర్నరీ డాక్టర్ చిరంజీవి, బి వెంకన్న సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, పి ఆర్ ఏ నిమ్మల శేఖర్, డిటిఎం కుసం రాజమౌళి , మంచినీటి కమిటీ అధ్యక్షులు రాము, వివో ఏ. జనార్ధన్, ఆశ ,అంగన్వాడి, గ్రామసభ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# యువతకు స్ఫూర్తిప్రధాత స్వామి వివేకానంద

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 12 ప్రభాతవార్త :**

స్వామి వివేకానంద యువతకు నిరంతర స్ఫూర్తి ప్రదాత అని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన ప్రాంగణంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, పుల్లూరి సుధాకర్‌తో పాటు డీన్లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోజారీచేసిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్‌ఘనపూర్ కేంద్రంలో 7కోట్ల రూపాయలతో పలుకాలనీలలో చేపట్టనున్న సిసిరోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలను కలిపి స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ ఏర్పాటు చేసినట్లు అందుకు సంబంధించి 25జనవరి 2025 రోజున ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని



తెలిపారు. అంతర్గత సిసిరోడ్లు, డ్రైనేజిలు, విద్యుత్, త్రాగునీరు సమస్యల పరిష్కారానికి 50కోట్లతో అభివృద్ధిపనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తే 29, సెప్టెంబర్ 2025 నాడు స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేస్తూ జీవోజారీ చేసిందని, ఇంతపెద్ద మొత్తంలో రాష్ట్రంలోని ఏ మున్సిపాలిటీకి నిధులు ఇవ్వలేదన్నారు. అందులో భాగంగానే సోమవారం 7కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, మరో 11కోట్ల పనులకు వారంరోజుల్లో శంకుస్థాపన చేసుకుంటామని తెలిపారు. ఈ 11కోట్ల పనులలో లైబ్రరీ, మున్సిపాలిటీ కార్యాలయం, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ వంటి పనులు ఉన్నాయని వివరించారు. మున్సిపాలిటీకి మంజూరు అయిన 50కోట్ల పనులను సంవత్సరంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా విజ్ఞప్తిచేసి మరో 50కోట్లు మంజూరు తీసుకువస్తానని వెల్లడించారు. నియోజకవర్గానికి మరో 3,500 ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని అందులో మున్సిపాలిటీలోని 18వార్డులకు వార్డుకు 25చొప్పున మొత్తం 450ఇందిరమ్మ ఇళ్లను స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీకి మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఫార్మర్ రిజిస్ట్రీ ప్రతీరైతు నమోదు చేసుకోవాలి



జనగామ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త

ఫార్మర్ రిజిస్ట్రీ ప్రతీరైతు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతురిజిస్ట్రీ అనేది రైతుల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసే ఒక ముఖ్యమైన కార్యక్రమని, ఇది అగ్రిస్టాక్ అనే వ్యవసాయ కంప్యూటరీకరణ ప్రణాళికలో భాగంగా అమలు అవుతోందని, రైతులపేరు, చిరునామా, మొబైల్ నంబర్, భూమి వివరాలు ఇందులో నమోదు అవుతాయని, ఈ రిజిస్ట్రీ ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా చేరతాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. పీఎం కిసాన్, పంటబీమా, సబ్సిడీలు వంటి పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని, ప్రతిరైతుకు ఒక ప్రత్యేక డిజిటల్ ఐడీ ఇస్తారన్నారు. ఇది పారదర్శకతను పెంచి, మోసాలను తగ్గిస్తుందని, ఈ రిజిస్ట్రీ ద్వారా రైతుల భూమివివరాలు సులభంగా గుర్తిస్తారన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను అర్థంచేసుకుని కొత్త విధానాలు రూపొందించగలదని, పంటలపై సలహాలు, బీమా, రుణాలు వంటిసేవలు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి ఇది ఒకసమగ్ర వేదికగా పనిచేస్తుందని, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యవసాయరంగం మరింత ఆధునికమవుతుందన్నారు. రైతులఆదాయం పెరగడానికి ఇది ఒక కీలకసాధనంగా మారుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సదుపాయాలు పెరగడం అవసరమన్నారు. రైతురిజిస్ట్రీ ద్వారా ప్రభుత్వపథకాల అమలు వేగవంతం అవుతుందని, జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ వ్యవసాయశాఖకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతీగ్రామానికి వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. పీఎం కిసాన్ తదుపరి వాయిదా డబ్బులు రైతులఖాతాలో జమ కావాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరని, రైతులందరూ కూడా తప్పనిసరిగా సంబంధిత ఏఈఓ ద్వారా కానీ మీ దగ్గరలో మీసేవ కేంద్రంలో కానీ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాష రైతులను కోరారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## - ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్‌శాఖ కార్యదర్శి శ్రీదేవితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాతోపాటు అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈనెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా



ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుదిజాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్‌లను గుర్తించడం వంటిపనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం కార్యాచరణ జారీలోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

**-ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు..: జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా**

జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. వార్డుల వారీగా తుదిఓటరు జాబితా సోమవారం విడుదల చేయడం జరిగిందని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా రేపు, ఈనెల 16న తుది పోలింగ్‌కేంద్రాల జాబితాను, పోలింగ్‌స్టేషన్‌ల వారీగా తుదిఓటరు జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాలప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు అధికారుల నియామకం పూర్తయ్యిందని, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్‌ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## పెంబర్తిలో ఆర్‌టీసీ బస్సులు ఆపాలని విజ్ఞప్తి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లాకేంద్రం నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలోని పెంబర్తి గ్రామంలో బస్టాప్‌వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని ప్రజావాణిలో సర్పంచ్ చిన్నబోయిన రేఖ, ఉప సర్పంచ్ కొండబోయిన రాజు, పెంబర్తి వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సానుకూలంగా స్పందిస్తూ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ యూత్ అవార్డుకు ఎంపికైన రెయిన్‌బో యువజనసంఘం

తరిగొప్పుల, జనవరి 12 ప్రభాతవార్త :



సామాజిక సేవా దృక్పథంతో విశేష కృషి చేస్తున్న తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన రెయిన్‌బో యూత్ ప్రతిష్ఠాత్మకమైన ఉత్తమ యువజన అవార్డు ను అందుకుంది. వివేకానంద టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేర్యాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేశారు. మండలస్థాయిలో యువతను ప్రోత్సహిస్తూ, సామాజిక స్పృహతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను ఈ పురస్కారానికి రెయిన్‌బో యూత్‌ను ఎంపిక చేసినట్లు వి.టి అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ అవార్డును యూత్ అధ్యక్షులు భోగం అనూప్, అంకంరాజు, మంచినీళ్ళ హరిప్రసాద్‌లు వి.టి అసోసియేషన్ ప్రతినిధుల చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తమ సంఘం చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి ఉత్తమ యువజన అవార్డుఖి అందించినందుకు వివేకానంద టీచర్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ గుర్తింపుతో తమ సభ్యుల్లో మరింత ఉత్సాహం పెరిగిందని, భవిష్యత్తులో మండల అభివృద్ధికి, పేద ప్రజల సేవకు పాటు పడతామని పేర్కొన్నారు.

## సిద్దేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు సన్మానం



బచ్చన్నపేట, జనవరి 12 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం కొడవటూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ధర్మకర్తలు కరుణాకర్ రెడ్డి, రాములు, భాస్కర్, రాజయ్యల ఆధ్వర్యంలో సోమవారం బచ్చన్నపేట మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఇజ్జగిరి రాములు (బండనాగారం), ఆల్వాల నర్సింగరావు (బచ్చన్నపేట), బల్లరవి (కట్కూరు), బి.వినోద్ కుమార్‌రెడ్డి (రామచంద్రపురం), జేరిపోతుల రాజు (ఇటుకలపల్లి), నర్సమ్మ (బసిరెడ్డిపల్లి), వార్డుమెంబర్లు రవీందర్‌రెడ్డి, వేముల నరేష్, చొప్పరి మల్లేశం, పి యాదగిరి, బాలమణి, సతీష్‌లను సన్మానించినట్లు తెలిపారు.

# అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిచేస్తా

బచ్చన్నపేట, జనవరి 12 ప్రభాతవార్త :

అందరి సహకారంతో వివిఎస్‌ఆర్ నగర్ గ్రామం అభివృద్ధి చేస్తానని వివిఎస్‌ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గోడుగు రేణుక కమలకర్ అన్నారు. సోమవారం వివిఎస్‌ఆర్ నగర్ గ్రామపంచాయతిలో పంచాయతీ కార్యదర్శి రూబినసూల్తాన ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలతోకలిసి పలు సమస్యలగురించి చర్చించారు. అనంతరం సర్పంచ్ గొడుగు కమలకర్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో గ్రామం అభివృద్ధి కృషి చేస్తానని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తిసుకొని వచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలిని కోరారు. గ్రామ అభివృద్ధిలో అందరూ పాలుపంచుకొని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉత్కం వెంకట్రాం సంతోష, వార్డు సభ్యులు బోడ్డు యాదయ్య, చావన్ జెహింద్, చింతల శ్రీనివాస్, పుట్ట మహేష్,



అంగన్వాడి టిచర్ హజీర, గ్రామస్థులు గోడుగు కనకరావు పండుగ సుధాకర్, వంగ సురేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, చంద్రమోళి, సనాది రామచంద్రం, బండి సంజీవరెడ్డి, గోడుగు నవీన్, చావన్ పరమేష్, కాలియా బుచ్చాలు, రిపెష్ తదితరులు పాల్గొన్నారు.




# వివేకనందున్ని ఆదర్శంగా తీసుకోవాలి

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

వివేకనందున్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని తమ జీవితంలో ఉత్తమ విలువలను పాటించాలని శ్రీపరివార్ యోగాచార్యులు, ఐసిఐ ఇంపాక్ట్ చత్రపతి నర్సంపేట క్లబ్ ప్రెసిడెంట్, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ గౌరోజు సదానందం బాపూజీ అన్నారు. సోమవారం శ్రీ పరివార్ నర్సంపేట శాఖ, ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా వివేకానంద జయంతిని పురస్కరించుకొని సంజీవని ఆశ్రమంలో ఉన్న



పిల్లల పిల్లలకు 30 మినిట్స్ మోటివేషన్ క్లాస్ తీసుకోవడం జరిగింది మరియు వివేకానంద జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు పిల్లలకు తెలియజేస్తూ పదవ తరగతి విద్యార్థులను ప్రేరేపించారు. విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరివార్ నర్సంపేట శాఖ కమిటీ అధ్యక్షులు, ఐ సి ఐ ఇంపాక్ట్ చత్రపతి, ట్రెజరర్ కన్నెబోయిన ఏకాంబరం, శ్రీ పరివార్ యోగ సాధకులు పాపని లక్ష్మణ్‌బాబు, శ్రీ పరివార్ సాధకులు యోగ థెరపిస్ట్ గౌరోజు లావణ్య, ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ మోహన్ రావు, వారి సతీమణి వినోద పాల్గొన్నారు.

# శిశువుకు మురిపాలు తాగించాలి

**దుగ్గొండి, జనవరి 12, ప్రభాతవార్త**

జన్మించిన ప్రతి శిశువుకు గంటలోపు మురిపాలు పట్టించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపోత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉండే ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. గ్రామాల్లో సిబ్బంది చిన్నపిల్లలకు టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించే విధంగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చేయాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, సిహెచ్ఓ సలోమి, హెచ్ఈఓ



సాంబయ్య, సూపర్వైజర్స్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ సబితా, ఎల్ టి స్వప్న, ఏఎన్ఎమ్ లు సరస్వతి, రజిత, సరిత, ఆశా కార్యకర్తలు రజిత, సునీత, రాధిక, సరళ తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**



బాదిత కుటుంబానికి పోచమ్మ యూత్ క్లబ్ సభ్యులు అండగా నిలిచారు. సోమవారం గంగుల రాజేష్ కుటుంబానికి యూత్ సభ్యుల సమక్షంలో 50రూ. చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు ,ఉడుగుల రాంబాబు,మొలుగురి చంద్రమోళి, మొలుగురి సుదర్శన్ , బోల్లెని నరసింహరాములు,అయిలయ్య, పాపయ్య, సాంబయ్య,రాజు,సోములు అకుతోట రాజు, రాజయ్య.. గంగుల బాబు, రాజయ్య తడితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు



**నల్లబెల్లి, జనవరి 12,ప్రభాతవార్త**

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం దేహదారుఢ్యం తో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని మండలంలోని రంగాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొన్నం యాకుబ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యువజ్యోతి యూత్ క్లబ్ గౌరవాధ్యక్షుడు దామ సాంబయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్న క్రీడలను ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాకూబ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదివి లక్ష్యసాధన వైపు అడుగులు వేస్తూ క్రీడలలో రాణించాలని యువతకు ఆయన సూచించారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు వ్యాయామము లభించి మంచి ఆలోచనలు రేకెత్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య. పోలీసులు జితేందర్ ఓదెలు పీఈటీలు. జి రవీందర్. జి బిక్షపతి. యు.శేఖర్. శ్రీకాంత్. విజేందర్. మహేష్. తోపాటు వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు, స్పోర్ట్స్ టార్చ్ లైట్ ర్యాలీ




**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం నుంచి అంగడి ప్రదేశం వరకు సీఎం కప్పు స్పోర్ట్స్ టార్చ్ లైట్ ర్యాలీ సోమవారం నిర్వహించారు. జిల్లా స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో సిఐ రఘుపతి రెడ్డి, ఎంఈఓ కొర్ర సారయ్యలు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో చదువుతోపాటు క్రీడల్లో ప్రతి ఒక్కరు రాణించాలన్నారు. క్రీడల్లో నైపుణ్యత సాధించి ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనే విధంగా క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకొని క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్రం పేరు నిలపాలని సూచించారు. ఉన్నత భవిష్యత్తులకు స్పోర్ట్స్ దోహాద పడతాయన్నారు. ఈ ర్యాలీలో ఎస్ఐలు అరుణ్,శ్రీనివాస్ కె ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు, గోపాలరావు బుచ్చి రాములు, స్వామి, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకనంద జయంతి వేడుకలు

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక నాయకుడు రామకృష్ణ మిషన్ వ్యవస్థాపకుడు



స్వామివివేకనంద 163వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో వివేకనందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డెపల్లి నర్సింహరాములు, నాయకులు తనుగుల అంబేద్కర్, పొదిల్ల రామ్‌చందర్, కుంబం కోమల్‌రెడ్డి, మల్యాల సాంబమూర్తి, దుగ్యాల సమ్మయ్య, పొనుగోటి రవీంద్రచారి, సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, మార్త సంధ్యారాణి పాల్గొన్నారు.

## బొజ్జతారకం ఆశయాలను కొనసాగిస్తాం



**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జాతారకం ఆశయం కొరకు పనిచేస్తామని ఆ పార్టీ నాయకులు జన్ను సాంబయ్య, అంకేశ్వరపు రమేష్, ఎడ్ల రవిముదిరాజ్, లావుడ్య మధూకర్‌లు అన్నారు. సోమవారం పట్టణంలో జరిగినా సమావేశంలో పాల్గొన్నా అనంతరం మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పార్టీని రద్దు చేస్తే గతంలో తీర్మాణం చేశామని తామందరం బొజ్జతారకం ఆర్‌పిఐ పార్టీలో పనిచేయాలని నిర్ణయించుకున్నామన్నారు. కొంత మంది గతంలో స్థాపించిన పార్టీలో గందర గోళాలు సృష్టించడం వల్ల పార్టీలో అంతర్గత చర్చలు జరిగాయని ఇక నుంచి బొజ్జా తారకం పార్టీ పునర్నిర్మాణం చేసుకొని నూతన ఆలోచనలతో బహుజన వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో శ్రీరాముల పైడి, రుద్రారపు హేమలత, కుంచాల వెంకటేశ్వర్లు, బుర్రి సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది




**దుగ్గొండి, జనవరి 12, ప్రభాతవార్త**

ఆటలతో మానసిక ఉల్లాసం, శారీరకదారుఢ్యం పెంపొందువుతోందని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై రావుల రణధీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కప్ 2025 26 స్పోర్ట్స్ అతంటి ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల గుండా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ శత్రుజ్ఞ, పంచాయతీ కార్యదర్శులు వేణు ప్రసాద్, వైనాల రాజు, సతీష్, కుమార్, ఎస్. కె యాస్మిన్, కవిత, అశోక్, పిడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశభవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర

**దుగ్గొండి, జనవరి 12, ప్రభాతవార్త**



దేశ భవిష్యత్ నిర్మాణంలో యువత పాత్ర కీలకమైందని యూత్ ఫర్ స్వచ్ఛ దుగ్గొండి వ్యవస్థాపక అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా దుగ్గొండి మండల కేంద్రం లో అయఎ స్వామి వివేకనందుని విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ లేవండి, మేల్కొండి, గమ్యం చేరేవరకు ఆగకండి మాటలు యువతకు శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని ప్రదానం చేస్తాయన్నారు. యువత దేశభవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని అయన సూక్తులు గుర్తు చేస్తూ బంగారు తెలంగాణ నిర్మాణం లో అందరు యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ దుగ్గొండి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోకల నర్సింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి సుధాకర్, వార్డ్ మెంబెర్స్ కక్కెర్ల ప్రమోద్, ముప్పారపు అశోక్, శంకషీ సంపత్, కందికొండ రాజు, చల్ల కిషన్, గొర్కటి రాజు కుమార్ యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామిని నిలబెట్టుకున్న కొత్తపేట సర్పంచ్

**-బోన్ల ద్వారా కోతులను**


**పట్టి అడవికి తరలింపు**

బయ్యారం,జనవరి12,ప్రభాతవార్త:



బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ గత ఎన్నికల ప్రచారంలో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే కోతుల బెడద సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తరుణమే ఇచ్చిన హామి మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కోతులను పట్టే బృందాలను రప్పించి ప్రత్యేకమైన బోన్ల ద్వారా సోమవారం తెల్లవారుజామున కొత్తులను పట్టి అడవిలో వదిలివేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు కోతులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పంటలను నాశనం చేయడం, ఇంట్లోకి ప్రవేశించడం, విద్యుత్ తీగెలను పాడుచేయడం, రోడ్లపై నడిచే ప్రజలపై దాడులు చేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతుండడంతో వృద్దులు, చిన్నపిల్లలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటీవల తాత్కాలికంగా కొండముచ్చు వేషాధారణతో, టపాసులను పేల్చి భయపెట్టిన సమస్య పరిష్కారం కావడం లేదని గ్రహించి పక్క రాష్ట్రం నుండి కోతులను పట్టే ప్రత్యేకమైన నిపుణులను పిలిపించి మూడువందలకు పైగా కోతులను పట్టించి దట్టమైన అటవీప్రాంతంలో తరలించామని, మరో రెండు,మూడు రోజుల్లో గ్రామంలోని కోతులను పూర్తిగా పట్టించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# గార్ల,బయ్యారం సీఐగా రవీందర్‌యాదవ్

బయ్యారం,జనవరి12,ప్రభాతవార్త:



గార్ల,బయ్యారం సీఐగా విధులు నిర్వహించిన భూక్య రవికుమార్ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల సీఐగా విధులు నిర్వహించిన రవీందర్ యాదవ్ సోమవారం గార్ల,బయ్యారం సీఐగా బాధ్యలు చేపట్టారు.

# బయ్యారంలో నేడు గొబ్బెమ్మల పంపిణీ

**-గో సేవ విభాగం సభ్యులు తుమ్మల శ్రీనివాస్**

బయ్యారం,జనవరి12,ప్రభాతవార్త:



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గత పదిరోజులుగా మండల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం సభ్యులు, గో సేవ సమితి సభ్యులు తుమ్మల శ్రీనివాస్, కపిల్, కనకరాజు బృందం సంక్రాంతి గొబ్బెమ్మల పంపిణీ కోసం ఆవుపేడ, ఆవు మూత్రంతో ఎంతో నిష్టగా తయారుచేసి బోగి పండుగ రోజున అందరికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తుమ్మల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం బోగి పర్వదినాన్ని పురస్కరించుకొని రామాలయం, శివాలయం, బయ్యారం గ్రామపంచాయతీ సెంటర్లలో సంక్రాంతి గొబ్బెమ్మలు అందుబాటులో ఉంటాయని కావాల్సిన వారు తీసుకోవాలని గో సేవ సమితి సభ్యులు కోరారు. గొబ్బెమ్మలు కృష్ణుడిని ప్రేమించిన గోపికల భక్తికి చిహ్నంగా భావిస్తారన్నారు. గొబ్బెమ్మలు ముగ్గులతో ఇంటిని అలంకరించడం లక్షిదేవిని ఆహ్వానించడమని నమ్మకం. దీనివల్ల ఇంట్లో సంపద, శ్రేయస్సు వస్తాయని భావిస్తారన్నారు.

# క్రీడల్లో గెలుపొటములు సహజం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి12,ప్రభాతవార్త:

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మా అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని 29వ వార్డులో దివంగత ఐద్వా నాయకురాలు సూర్ణపు సావిత్రమ్మ స్మారకార్ధంగా నిర్వహించిన క్రీడలు సోమవారం రెండవ రోజు ఆయన ప్రారంభించారు. దైద సురేందర్ అధ్యక్షతన 14సంవత్సరాల లోపు బాలురకు కబడ్డి, మహిళలకు కబడ్డీ, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్, తాడు ఆట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం నుండి గుమ్మనూరు ప్రాంతంలో గత 30ఏళ్లుగా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ పోటీల్లో బాలుర కబడ్డీలో గుమ్మనూరు సి, మెగ్యతండాకు రెండవ బహుమతి, గుమ్మనూరు బి టీమ్‌కు మూడవ బహుమతి పొందారు. సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ నా జీవిత భాగస్వామి జ్ఞాపకార్ధంగా నిరంతరం క్రీడలను ప్రొత్సహిస్తామని తెలిపారు. ఆయా క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రవి, రామకృష్ణ, రామచందర్, ఆకుల రాజు, ముత్తయ్య, జంపయ్య, స్వప్న, స్వరాజ్యం, శ్రావణ్, కిరణ్, ప్రశాంత్, కోచ్ జ్యోతి, శివ తదితరులు పాల్గొన్నారు.



# వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నగూడూరు,జనవరి12,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సంపత్‌కుమార్ చేతుల మీదుగా వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. చిన్నగూడూరు సర్పంచ్ బత్తెం రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆదాం, కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు ఉప్పలయ్య, కాంగ్రెస్ నాయకులు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్‌లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా పాఠశాలలను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 79పాఠశాలలు మంజూరు కాగా 76పాఠశాలలకు టెండర్లు పూరినత అయ్యాయని, 18పాఠశాలల్లో పనులు మొదలు పెట్టారని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్‌లు ప్రతివారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి రాష్ట్రంలో సదరు పాఠశాలలు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటి డెవలప్‌మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ మాట్లాడుతూ జిల్లాలో రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలం అయ్యగారిపల్లిలో ఒకటి, మహబూబాబాద్ నియోజకవర్గం బొడ్డుగొండలో ఒకటి మంజూరు కాగా సంబందిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, పనులు ప్రారంభమైయ్యాయని వచ్చే విద్యాసంవత్సరం నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అధికారులు పాల్గొన్నారు.



# కచనపల్లి ఉపసర్పంచ్ ఎన్నికపై వార్డు సభ్యుల ఆరోపణలు

బయ్యారం,జనవరి12,ప్రభాతవార్త:



మండలంలో డిసెంబర్ 14న పంచాయతీ ఎన్నికలు జరిగిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక చేయడంలో అధికారులు మెజారిటి వార్డు సభ్యుల ఆమోదం లేకుండానే ఉపసర్పంచ్ ఎన్నిక విషయంలో ముగ్గురు వార్డు సభ్యుల బలం ఉన్న వారికి ఉపసర్పంచ్ కేటాయించడం పట్ల కచనపల్లి వార్డు సభ్యులు చాట్ల కుమారి, అలెం కృష్ణవేణి, చింత శ్రీరామ్, బనోత్ సోమి, కోట్టెం సావిత్రి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 8వార్డులు ఉండగా ఐదు వార్డులు మెజారీటి ఉన్న మా ప్యానల్ గెలుపొందిందని అయినా ఉపసర్పంచ్ పదవి మాకు దక్కకుండా అధికారులు కుట్రలు చేసి ముగ్గురు వార్డు సభ్యులు గెలిచిన ప్యానల్ అయిన దారావత్ శ్రీనుకు ఉపసర్పంచ్ పదవి ఎలా ఇస్తారని దుయ్యబట్టారు. దీనిపై విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# బీటి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ సొసైటి చైర్మన్

బయ్యారం,జనవరి12,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలో గత ప్రభుత్వం హాయంలో ఐటిడిఏ నిధులు మూడు కోట్లతో బీటీ రోడ్డు పనులు మంజూరి కాగా నిర్మాణ పనుల్లో సదరు కాంట్రాక్టర్‌కు బిల్లులు రాక పనులు నత్తనడకన సాగడంతో ఇటీవల ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డిల నేతృత్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి, ఇతర మంత్రులను కలసి బిల్లులు మంజూరు చేయాలని సత్వరమే నిర్మాణ పనులు చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. సోమవారం జగ్గుతండా సమీపంలోని లింగమంతుల గుడి నుండి స్మశానవాటిక నుండి వెంకట్రాంపురం మీదుగా ఎంపిడివో కార్యాలయం వరకు పూర్తి అయిన బీటీ రోడ్డు పనులను పరిశీలించి కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. సూరం సుధాకర్‌రెడ్డి, వెంకటపతి, నాగరాజు, మల్లయ్య, సంపత్, శ్రీనివాస్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో... బ్రాహ్మణ కొత్తపల్లి విద్యార్థికి ప్రధమ బహుమతి

నెల్లికుదురు,జనవరి 12,ప్రభాతవా

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి యుపిఎస్ పాఠశాలలో 6వ తరగతి ఉద్యమ బేసిస్తున్న విద్యార్థి చక్రాధర్ కురాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో బ్రాహ్మణకొత్తపల్లి విద్యార్థికి ప్రధమ బహుమతి వచ్చినట్లు అ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో పాఠశాల గైడ్ టీచర్ తో కలిసి హెచ్ఎం మాట్లాడుతూ మాట్లాడుతూ....కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 7, 8, 9 తేదీలలో మూడు రోజులపాటు



నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్లో బ్రాహ్మణకొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పెరుమాండ్ల చక్రధర్ అద్భుత ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతి సాధించాడన్నారు.గత నవంబర్ నెలలోనే చక్రధర్ మహబూబాబాద్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించగా, ఆ విజయంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు గట్టి పోటీ ఇవ్వటమే కాక తన సైన్స్ ప్రాజెక్ట్‌తో న్యాయనిర్ణేతల బృందాన్ని ఆకట్టుకుని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషమన్నారు.విద్యార్థి చక్రధర్‌కు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, స్థానిక ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి తదితరుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ విజయం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని వారు తెలిపారు. చక్రధర్ రాష్ట్రస్థాయిలో సాధించిన విజయం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని మరియు భవిష్యత్ విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థికి గ్రామ సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్, ఏపీసీ చైర్మన్ తాళ్ల సునీత, ఉపాధ్యాయ బృందం సాయి, అశోక్, యాకుబ్ రెడ్డి, అనిల్, సంపత్ లు మరియు గ్రామస

## క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం నుండి మంచి గుర్తింపు లభిస్తుంది ఎస్సై సురేష్

నర్సింహులపేట జనవరి 12

క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం నుండి మంచి గుర్తింపు లభిస్తుంది



స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు సోమవారం మండలం పకీర తండలో సీతారామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని ఇలాంటి మారుమూల ప్రాంతంలో క్రీడలను గుర్తించి ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు అభినందించారు.

## యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

నరసింహుల పేట జనవరి 12 ప్రభాత వార్త

యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వివేకానంద 164వ జయంతి వేడుకల సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకులు యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదమాముల యాకయ్య ఉపసర్పంచ్ కాసయ్యాకయ్య చిర్ర సతీష్ గౌడ్ మున్వర్ యాదగిరి హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం-

### రూ.2 వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు జనవరి 12 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పర్యటించారు.సోమారంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను, గుడిబండ తండాలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఖానాపురంలో రూ.15 లక్షల ఎన్ ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సిసి రోడ్ల పనులకు, దుబ్బ తండాలో రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్టు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగు, సాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్టు హామీ నిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులకు కొత్త రేషన్ కార్డులు సైతం అందిస్తున్నామని తెలిపారు. నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదని, రూ.2 వేల కోట్ల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. విమర్శలకు భయపడబోమని... అభివృద్దె ఏజెండాగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,చాపల అనిత బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి,విద్యాకర్ రెడ్డి,మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,సర్పంచ్ లు మై పాషా, విజయ లింబ, బానోత్ అభిరామ్ నాయక్, బంగారు రమేష్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరు శ్రీనివాస్, పేరటి యాకూబ్ రెడ్డి,జలకం శ్రీనివాస్, ధరావత్ సోమన్న,తూనం శ్రవణ్ కుమార్, బిక్షం గౌడ్, బచ్చలి లక్ష్మణ్, సోమ్లా నాయక్, అశోక్, సతీష్,పరశురాం, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓమహేందర్ రెడ్డికి ఘన సన్మానం

ఇనుగుర్తి, జనవరి 12, ప్రభాతవా

ఓసి సంక్షేమ సంఘం ఇనుగుర్తి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బొబ్బిలి మహేందర్ రెడ్డిని అంబేద్కర్ యువజన సంఘం, ఇనుగుర్తి, అయ్యగారిపల్లి గ్రామాల ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తమ్మడపల్లి కుమార్, మలిశెట్టి శోభన్, దిశ కమిటీ సభ్యులు బాబురావు, యువసేన యూత్ అధ్యక్షులు ఉప్పు నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, మాజీ సర్పంచి దార్ల రామ్మూర్తి, బిజేపీ మండల అధ్యక్షుడు దుంపల సందీప్, కొలిపాక నారాయణ, వార్డు సభ్యులు వేముల శ్రీను, గుజ్జునూరి శ్రీకాంత్, నద్దునూరి ప్రశాంత్, పప్పుల వెంకన్న టీచర్, సలీం, తమ్మడపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.








## రైతులు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ లో పేరు నమోదు చేసుకోవాలి సర్పంచ్ బాలు నాయక్

నరసింహుల పేట జనవరి 12 ప్రభాత వార్త

రైతులందరూ తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు సాగు చేసిన పంటల వివరాలు రైతు రిజిస్ట్రేషన్ లో పేర్లు తప్పనిసరిగా నమోదు



చేసుకోవాలని వంతలడ పల సర్పంచ్ మాలోత్ బాలు నాయక్ అన్నారు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రైతుల పంటల వివరాల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలు రైతులు పండించిన పంటలు మార్కెటింగ్ కోసం ప్రభుత్వం నుండి వచ్చే రైతు సంక్షేమ పథకాల కోసం తప్పనిసరిగా రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో వినయ్ కుమార్ జిపిఓ రాధిక రైతులు రాములు నవీన్ సైదా చారి మంగ్య హేమ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం

ఇనుగుర్తి, జనవరి 12, ప్రభాతవా

ప్రపంచ మార్గదర్శకులు స్వామి వివేకానందుని జయంతి వేడుకలు ఇనుగుర్తి మండల కేంద్రంలో, అయ్యగారిపల్లి గ్రామంలో యువసేన యూత్, ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇనుగుర్తి, అయ్యగారిపల్లి గ్రామాల సర్పంచులు, తమ్మడపల్లి కుమార్, మలిశెట్టి శోభన్ వేడుకల్లో పాల్గొని వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలలోని శక్తియుక్తులను తట్టి మేల్కొని లేపిన గొప్ప చైతన్య శీలి స్వామి వివేకానంద అని అన్నారు. భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలను జాగృతం చేసిన తాత్వికుడు, మేధావి వివేకానందుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంతం జ్యోతి వెంకన్న, దిశ కమిటీ సభ్యులు బాబురావు, యువసేన యూత్ అధ్యక్షులు ఉప్పు నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, మాజీ సర్పంచి దార్ల రామ్మూర్తి, ఓసీ సంఘం మండల అద్యక్షుడు బొబ్బిలి మహేందర్ రెడ్డి, బిజేపీ మండల అద్యక్షుడు దుంపల సందీప్, కొలిపాక నారాయణ, వార్డు సభ్యులు వేముల శ్రీను, గోపందాస్ కృష్ణ, గుజ్జునూరి శ్రీకాంత్, బూర ఇస్తారి, నద్దునూరి ప్రశాంత్, పప్పుల వెంకన్న, డా,, వెంకటేశ్వర్లు, మలిశెట్టి మహేష్, చీకటి స్టాలిన్, బాలు, సంపత్, మార్క నరేష్ , ప్రదీప్, దేవేందర్, హర్షవర్ధన్, సుమన్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# మచ్చర్ల అడవుల్లో మల్లన్న జాతర

## జనసంద్రం కానున్న దేవుని గుట్ట
## మూడు రోజుల వేడుకకు ఏర్పాట్లు
## నేడు మచ్చర్లలో శోభాయాత్ర

*గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మచ్చర్ల అడవుల్లోని దేవుని గుట్టపై జాతర సందడి నెలకొననుంది. మూడు రోజుల పాటు కన్నుల పండుగగా జరిగే వేడుకలతో దేవునిగుట్ట భక్త జన సందోహంతో నిండిపోనుంది. మల్లిఖార్జునస్వామి కళ్యాణోత్సవ వేడుక కనువిందు చేయనుంది. వివిధ ప్రాంతాల నుండి మల్లన్న దేవుడికి మొక్కులు చెల్లించుకునేందుకు తరలి వచ్చే భక్తులతో మచ్చర్ల అటవీ ప్రాంతం కోలాహలంగా మారనుంది. గత అనేక సంవత్సరాలుగా ప్రతి సంక్రాంతికి మచ్చర్ల శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న దేవుని గుట్టపై కొలువుదీరి ఉన్న మల్లిఖార్జున స్వామిని కొలుస్తూ మచ్చర్ల యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మూడు రోజుల జాతర నిర్వహించడం ఆనవాయితిగా వస్తున్నది. ఇందులో భాగంగా ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈనెల 14 నుండి 16 వరకు దేవుని గుట్టపై వేడుకలు నిర్వహించేందుకు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. దేవునిగుట్టపై గతంలో ఒక మల్లిఖార్జున స్వామికి మాత్రమే ఆలయం నిర్మించి పూజిస్తుండగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ సహకారంతో ఈసారి భ్రమరాంబికాదేవి ఆలయాన్ని కూడా నిర్మిస్తున్నారు. ఇది ఈ జాతరలో ప్రత్యేకతను సంతరించుకోనుంది. మల్లిఖార్జునస్వామి ఆలయంలో ఇప్పటికే స్వామి వారి విగ్రహంతో పాటు మేడలమ్మ, కేతమ్మ దేవతల విగ్రహాలు, శివలింగం, నందీశ్వర విగ్రహాలను ఏర్పాటు చేసిన క్రమంలో కొత్తగా నిర్మిస్తున్న ఆలయంలో భ్రమరాంబికాదేవి విగ్రహాన్ని కూడా వేదమంత్రాల మధ్య ప్రాణప్రతిష్ట చేయనున్నారు. ఈనెల 14 నుండి దేవునిగుట్టపై జాతర ప్రారంభం కానున్న క్రమంలో 13న (మంగళవారం) సాయంత్రం మచ్చర్ల గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించి జాతర సామాగ్రి బుట్టలతో భక్తులందరు అదేరోజు రాత్రికి దేవునిగుట్టకు చేరకుంటారు. ఆ తెల్లవారి నుండి అసలు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. 14న ఉదయం మహాగణపతి పూజ, పుణ్యాహవచనంతో వేడుకలు ప్రారంభించి అభిషేకాలు, హోమాలు నిర్వహిస్తారు. అదేరోజు అమ్మవారి విగ్రహప్రతిష్ట కూడా చేస్తారు. ఇక 15న మధ్యాహ్నం 1.30 గంటలకు శ్రీమల్లిఖార్జునస్వామి కళ్యాణోత్సవం, ఆ తర్వాత యాదవ భక్తుల బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ పూర్తయిన తర్వాత నిర్వాహకులు, భక్తులు దీక్ష విరమణ చేసి కింద ఉన్న ఎల్లమ్మతల్లి ఆలయానికి చేరుకుంటారు. 16న ఎల్లమ్మతల్లికి, బద్దిపోచమ్మ తల్లికి బోనాల సమర్పణతో పాటు ఇతరత్రా సాంప్రదాయ వేడుకలు నిర్వహించి ఉత్సవ ముగింపు చేస్తారు. ఈ మూడు రోజుల జాతర సమయంలో గుట్టపైన, గుట్ట కింద పట్నాలు తొక్కుడు, ఒగ్గు కథల గానాలు, శివసత్తుల పూనకాలు ప్రత్యేకతను సంతరించుకుంటాయి. వివిధ ప్రాంతాల నుండి పెద్దెత్తున తరలివచ్చే మల్లన్న భక్తుల సమక్షంలో జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జాతర నిర్వహణ కమిటీ ప్రతినిధులు తెలిపారు. కరపత్రాలు ముద్రించి జాతర గురించి ఊరూరా ప్రచారం కూడా చేపట్టారు. ఇదిలా ఉండగా ఈసారి దేవునిగుట్ట పైకి భక్తులు సులభంగా వెళ్లే రీతిలో రహదారిని కూడా అభివృద్ధి చేసారు.



## రంగుల రహదారి..!

*గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త*

ఇటీవలే నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు కాస్తా రంగుల రహదారిగా



మారిపోయింది. పెయింటింగ్‌లు వేసి వెరైటీగా రోడ్డును తీర్చిదిద్దారేమో అనుకునే విధంగా ఆ రోడ్డు కనిపించింది. నిజంగా అవి పెయింటింగులే అనుకుంటే మీరు ముగ్గులో కాలేసినట్టే! ఈ సిసిరోడ్డుపై కనిపించేవి అందంగా తీర్చిదిద్దిన రంగు రంగుల రంగవల్లులు. అవి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళామణులు రకరకాల రంగులనద్ది వేసిన అందమైన ముగ్గులు. ఆ రోజంతా ఆ మార్గంలో వెళ్లే వారికి అవి కనువిందు చేసాయి. ఇప్పుడు మీరు కూడా చూసి ఆనందించండి మరి.

## వీబీజీ రామ్‌జీ వద్దు ఉపాధి గ్యారెంటీ కావాలి

*కారేపల్లి జనవరి 18 ప్రభాత వార్త*

పేదలకు ఉపాధీ దూరం చేసే వీబీజీ రామ్‌జీ వద్దని ఉపాధికి గ్యారంటీ ఇచ్చే ఈజీఎస్‌ను పునరుద్ధించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం వ్యకాస ఆధ్వర్యంలో వీబీజీ రాంజీను రద్దు చేసి మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించాలని గ్రామపంచాయతీలో తీర్మానించాలని కోరుతూ కోమట్లగూడెం సర్పంచ్ ఎర్రిపోతు జయసుధ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా కేసగాని ఉపేందర్ మాట్లాడుతూ వామపక్ష మద్దతు కేంద్ర యూపీఏ !! 1 ప్రభుత్వం 2005లో ఉపాధీ చట్టాన్ని తీసుకవచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు పని దొరకడం ఆవాస ప్రాంతల అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని కి తూట్టు పొడిచి స్కీమ్ పేరుతో పేదలకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం వార్డు సభ్యులు ఈసం వెంకటేశ్వర్లు, కేసగాని నీలిమ, కళ్యాణపు వెంకటేశ్వర్లు, నాగమణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో స్వామి వివేకానంద జయంతి

*గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త*

ప్రఖ్యాత హిందూ యోగి, ఆధ్యాత్మిక గురువు, వేదాంత తత్వవేత్త స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లోని బిజెపి జెండా గద్దె వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ మేర్గు మల్లయ్య, వార్డు మెంబర్ గుగులోతు వినోద, దేసు సురేష్, చెల్పూరు శ్రీశైలం, పడాల నాగరాజు, ఎలగం రవి, అనిల్, శ్రీను పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా బస్టాండ్ సెంటర్‌లో స్వామి వివేకనంద జయంతి నిర్వహించారు.






## ముగ్గుల పోటీల బహుమతులు అందజేత

*గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త*

గూడూరు మేజర్ పంచాయతి పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక అంగడి సెంటర్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు బాలికలు, మహిళలు పాల్గొని రంగవల్లులు తీర్చి దిద్దడంలో పోటీ పడ్డారు. ఈ ముగ్గుల పోటీలో



విజేతలుగా ఐదుగురిని ఎంపిక చేసారు. ప్రథమ బహుమతి చెన్నబోయిన శ్రీదేవి గెలుచుకోగా ద్వితీయ బహుమతికి జక్కోజు సరిత, హారిక, తృతీయ బహుమతికి బి శ్రావణి, కె లావణ్యలు ఎంపికయ్యారు. కాగా విజేతలకు షీల్డులు, చీరెలు బహుమతులుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్, ఎఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎండి రసూల్, శివరాత్రి సంపత్, గోనే శోభన్, ఊట్ల రాజేష్, వార్డు సభ్యులు ఎస్ కుమార్, ఇ యాకాంబ్రం, డి కిషన్‌లు పాల్గొనగా న్యాయనిర్ణేతలుగా సిహెచ్ భిక్షపతి, పింగిలి శ్రీనివాస్‌లు వ్యవహరించారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.....
### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*తొర్రూరు జనవరి 13 ప్రభాతవా*

రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 79 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 79,09,164 విలువైన కళ్యాణలక్ష్మి ్మ-షాదీ ముబారక్ చెక్కులను తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి అక్రమాలకు అవకాశం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కల్యాణ లక్ష్మి ్మ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న రెండు నెలల్లో చెక్కులు అందజేస్తున్నామని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహార్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ, నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి ్మ,షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. తొర్రూరులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ నజీముద్దీన్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలకు మొదటిప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ప్రజల సమస్యలను తీర్చడానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా లోని వివిధప్రాంతాల నుండి తమసమస్యలను విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వారు ఇచ్చిన దరఖాస్తులను తీసుకోని సంబంధిత అధికారులకు తగుఆదేశాలు జారీ చేశారు.ఈ విధంగా ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమానికి 43దరఖాస్తులు రాగా వాటిని సంబంధితశాఖ అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణి అనంతరం వివిధ అంశాలపైన అధికారులతో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సమీక్షించారు. ముందుగా ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టొద్దని, క్షేత్రస్థాయిలో వాటిని పరిష్కరించి ప్రజలకి భరోసా కల్పించేందుకు అధికారులు కృషి చేయలన్నారు.రాష్ట్రస్థాయిలో ఆధార్ అప్‌డెషన్ ప్రక్రియలో (ఆధార్‌లో మార్పులు, చేర్పులు) జిల్లా టాప్‌లో ఉందని, ఇలాగే కొనసాగేలా మానటరింగ్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు.జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్‌లు ప్రతీరోజూ ఫర్టిలైజర్ షాప్‌లను పర్యవేక్షణ చేస్తు రైతుల అవసరాలకు సరిపడా యూరియా సరైన విధంగా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమహాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు పెడుతున్నారా లేదా అని ప్రతీనిత్యం తనిఖీలు చేస్తు పరిశీలించాలన్నారు. పీఎం పోషణ యాప్‌లో వందశాతం ఎప్పటికప్పుడు డేటాఎంట్రీ జరగాలన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్‌లకు సంబందించి కావాలిసిన ధ్రువపత్రాలను ఎలాంటి ఆలస్యం చేయకుండా తహసీల్దార్‌లు జారీ చేయాలన్నారు. జిల్లాలో మినీమేడారం జరిగే ప్రాంతాల్లో వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలను త్వరగా చేపట్టాలని భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, ఆర్థివోలు, వివిధ శాఖలకి చెందిన జిల్లాస్థాయి అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**మహబూబాబాద్ టౌన్,జనవరి12,ప్రభాతవార్త:**



విద్యార్థిని విద్యార్థులందరు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరరావు సూచించారు. స్వావి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా మాదకద్రవ్యాల వాడకుండా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ శక్తిని దేశ భవిష్యత్తు కోసం అంకితం చేయాలన్నారు. మాదకద్రవ్యాలు మొదట్లో క్యూరియాసిటి, స్నేహితుల ప్రలోభాలతో మొదలయ్యే అలవాట్లు, తర్వాత మనిషి నియంత్రణ కోల్పోయేలా మెదడు కణాలను దెబ్బతీసి జీవితాన్ని విచ్చిన్నం చేస్తాయన్నారు. అనంతరం జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవల గురించి తెలిపారు. ఇతర న్యాయపరమైన సలహాలకై టోల్ ఫ్రీ నెంబర్ 15100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ప్రసాద్, అద్యాపకులు ఎస్.ప్రసాద్, కృష్ణ, కావ్య, రేణుక, హరిలాల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీ మధ్య అవగాహన ఒప్పందం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 12 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహాలు - ముల్కనూర్ ఉమెన్స్ కోఆపరేటివ్" మధ్య అవగాహనా ఒప్పందం కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ వసతి గృహాల సంచాలకులు, ముల్కనూర్ ఉమెన్స్ కోఆపరేటివ్ సంస్థల మధ్య అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) కుదిరినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం తెలిపారు. ఈ అవగాహనా ఒప్పందం ఉపకులపతి ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి సమక్షంలో కుదిరింది. వసతిగృహాల సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్, ముల్కనూర్ ఉమెన్స్ కోఆపరేటివ్ సంస్థ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి, నిరంజన్, మాధవరెడ్డిలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పాలు అందజేయడానికి వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు. ఆచార్య టి.మనోహర్, ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డేంజర్ జోన్ ప్రజలకు శాశ్వత పునరావాసం కల్పించాలి

**-ప్రజావాణిలో కలెక్టర్‌కు తాడిచెర్ల గ్రామస్తుల వినతి**

**మల్హార్‌రావు, జనవరి 12, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఉపరితల బొగ్గు గనుల ప్రభావిత డేంజర్ జోన్ ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించి శాశ్వత పునరావసం కల్పించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు తాడిచర్ల ప్రజలు వినతి పత్రం అందజేశారు. డేంజర్ జోన్‌గా అధికారికంగా గుర్తించబడినప్పటికీ, ఇప్పటివరకు ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించకపోవడంపై చర్యలు తీసుకోవాలని కోరారు. డేంజర్ జోన్‌లో నివసిస్తున్న ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా, శాశ్వత పునరావాసం కల్పించకుండా జెన్కో అధికారులు తాత్కాలిక లీజుల మాటలు చెప్పడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని గ్రామస్తులు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎనిమిదేళ్లుగా గ్రామం డేంజర్ జోన్‌లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కుకు విరుద్ధమని వారు తెలిపారు. డేంజర్ జోన్‌లో ఉన్న ఇళ్లను ఖచ్చితంగా గుర్తించేందుకు అవసరమైన సర్వే ప్రక్రియ మల్హార్ తహసీల్దార్ కార్యాలయంలో సరిపడా సిబ్బంది లేకపోవడం వల్ల ఆలస్యం అవుతోందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది కొరత కారణంగా అర్హులైన కుటుంబాల గుర్తింపు, పునరావాసం, నష్టపరిహార ప్రక్రియలు ముందుకు సాగడం లేదని తెలిపారు. డేంజర్ జోన్ ఇళ్ల సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం వంటి అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కోరారు.ఈ విషయంపై తక్షణ నిర్ణయాలు తీసుకోకపోతే, లోకాయుక్త, హైకోర్టు ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) సహా తదుపరి న్యాయపరమైన చర్యలకు వెళ్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేసారపు రవి, కేసారపు సురేందర్, కోట మహేష్, తాండ్ర ఆశీర్వాదం, ఇందారపు రాజపోచయ్య, కొలుగూరి సంపత్, తాండ్ర సామెల్, మాటూరి అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజావాణీలో 46 దరఖాస్తుల స్వీకరణ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 46 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు రానున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఆత్మవిశ్వాసం పొందించడంలో స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ఐడిఓసీలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.సోమవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత లక్ష్యసాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని, సమాజ సేవను తమ జీవిత లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివేకానందుని ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దేశకమని, విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డీఓ హరికృష్ణ, యువజన సర్వీసులు శాఖ సిబ్బంది సాగర్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్ప పూజిత స్మారకార్థం కబడ్డీ టోర్నమెంట్ విజయవంతం

**-విజేతలకు బహుమతుల అందజేత**

**మల్హార్‌రావు, జనవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని ఆడువాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కీ.శే ఇప్ప రాజయ్య, ఇప్ప పూజిత స్మారకార్థం మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. పోటీలలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి టీములు పాల్గొనగా వల్లెంకుంట టీం మొదటి బహుమతి గెలుపొందగా విజేతలకు 5116 రూపాయల నగదు బహుమతిని అందజేశారు. అదేవిధంగా అడువాలపల్లి టీం రెండో బహుమతి గెలుపు గెలుపొందగా 3,116 నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రైజ్ మనీని ఇప్ప రవీందర్, ఇప్ప కృష్ణకర్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఆర్గనైజర్‌గా కె.రణదేవ్, జి.శ్రీను వ్యవహరించగా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామసభ తీర్మాణం ఎఫెక్ట్..

**-ఉపాధి హామీ రోడ్డు ఆక్రమణదారులకు షాక్..!**

**-అక్రమ గేటు చర్యలకై నోటీసు జారీ చేసిన యంత్రాంగం**

**మహదేవపూర్, జనవరి 12, ప్రభాతవార్త**



మండలంలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలోని క్రిందిమన్నెపు గూడెం వద్ద గల ఎయిర్‌టెల్ టవర్ సమీపంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఆక్రమించి, అడ్డంగా గేటు ఏర్పాటు చేసిన వ్యక్తులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. రైతులు తమ వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లడానికి వీలుగా ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్డును నిర్మించారు. అయితే కొందరు వ్యక్తులు ఇట్టి పబ్లిక్ రోడ్డుకు గేటు వేసి రైతుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారు. కాగా ఈనెల 9న నిర్వహించిన కాళేశ్వరం తొలి గ్రామసభలో రైతులు ఈ సమస్యను దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా అవసరాల కోసం వేసిన రోడ్డును మూసివేయడం చట్ట విరుద్ధమని సభలో చర్చించారు. రైతుల విన్నపాన్ని పరిశీలించిన గ్రామసభ, తక్షణమే ఆ గేటును తొలగించాలని, బాధ్యులకు నోటీసులు ఇవ్వాలని తీర్మాణించింది. కాగా గ్రామసభ తీర్మాణం మేరకు సోమవారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, అక్రమంగా గేటు ఏర్పాటు చేసిన వారికి నోటీసులు అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనితో తమ సాగు పనులకు మార్గం సుగమం అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసి పాటుపడుదాం..

**-గ్రామసభలో సింగారం సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య పిలుపు**

**మహాముత్తారం, జనవరి 12, ప్రభాతవార్త**



గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని, రాజకీయాలకు అతీతంగా సింగారం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 'గ్రామ సభ'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ సమ్మయ్య మాట్లాడుతూ..గ్రామంలోని మౌళిక సదుపాయాల కల్పనే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. మురుగు కాలువల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి సరఫరా వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, చెత్త సేకరణను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ సభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. గ్రామ అభివృద్ధిపై ప్రజలు ఇచ్చే సలహాలు, సూచనలను ఎల్లప్పుడూ స్వీకరిస్తామని, పారదర్శకమైన పాలన అందిస్తానని సర్పంచ్ సమ్మయ్య పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమార్, ఉపసర్పంచ్ పోలం రాజక్క, వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూరారంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**మహదేవపూర్, జనవరి 12, ప్రభాతవార్త**



మహాదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జెండా గద్దెపై పార్టీ జెండాను సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సూరారం, రాపెల్లి కోట గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**-కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ**

**-ముగిసిన 'మహదేవపూర్ ప్రీమియర్ లీగ్'**

**-విజేతగా నిలిచిన బ్రాహ్మణపల్లి 'హిందుస్థాన్' క్రికెట్ జట్టు..**

**మహదేవపూర్, జనవరి 12, ప్రభాతవార్త**

మహదేవపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన 'మహదేవపూర్ ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి కాటారం డిఎస్పీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు





అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన బ్రాహ్మణపల్లికి చెందిన 'హిందుస్థాన్ క్రికెట్ టీమ్' ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా ఆవిర్భవించింది. వారికి రూ. 20వేల నగదు బహుమతితో పాటు, విజేత కప్, మెడల్స్ అందజేశారు. అలాగే రన్నరఫ్‌గా నిలిచిన అంబట్‌పల్లికి చెందిన 'డ్రీం 11' జట్టుకు రూ.10వేల నగదు, కప్, మెడల్స్ ప్రధానం చేశారు. ఈసందర్భంగా కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ మాట్లాడుతూ..క్రీడలు కేవలం వినోదానికే కాకుండా శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇటువంటి టోర్నమెంట్‌ల వల్ల పోలీసులకు, యువతకు మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన ఆకాంక్షించారు. ఇదే వేదికపై ఆయన యువతకు రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో మహదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులకు 30వాలీ బాల్ కిట్లను ఈసందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, మహదేవపూర్, పలిమెల ఎస్సైలు కె.పవన్ కుమార్, సాయి శశాంక్, జె.రమేష్, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.





# అగ్రి స్టాక్ - తెలంగాణ రైతు రిజిస్ట్రేషన్

**-రైతు భవిష్యత్తుకు డిజిటల్ పునాది**

**-రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు**

**పలిమెల, జనవరి 12, ప్రభాతవార్త**


కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రైతు రిజిస్ట్రీని అమలులోకి తీసుకొచ్చింది. రైతుల భూములు, పంటలు, పంట పెట్టుబడులు, ప్రభుత్వ పథకాలు వంటి వివరాలను ఒకే డిజిటల్ వేదికపై నమోదు చేయడం ద్వారా రైతుకు అవసరమైన సహాయాన్ని వేగంగా, పారదర్శకంగా అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

**-అగ్రి స్టాక్ - రైతు రిజిస్ట్రీ అంటే ఏమిటి?**

అగ్రి స్టాక్ అనేది రైతుల పూర్తి సమాచారాన్ని డిజిటల్‌గా నమోదు చేసే ఒక సమగ్ర వ్యవస్థ. ఇందులో రైతు పేరు, ఆధార్ నెంబర్, భూమి వివరాలు, పంట రకం, సాగు విస్తీర్ణం, బ్యాంక్ ఖాతా వంటి వివరాలు భద్రపరచబడతాయి. ఈ రిజిస్ట్రీ ద్వారా ప్రభుత్వం రైతును నేరుగా గుర్తించి పథకాలు అందించగలుగుతుంది.

**-రైతులు ఈ రిజిస్ట్రేషన్ ఎందుకు చేసుకోవాలి?**

అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీ వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. రైతు సంక్షేమ పథకాలు నేరుగా రైతుకే చేరుతాయి. పంట నష్టం పరిహారం త్వరగా అందుతుంది. పంటల బీమా ప్రక్రియ సులభమవుతుంది. ఎరువులు, విత్తనాల సరఫరాలో ఇబ్బందులు తగ్గుతాయి. భవిష్యత్తులో రైతు రుణాలు, సబ్సిడీలు సులభంగా లభిస్తాయి. ప్రభుత్వం అమలు చేసే అన్ని వ్యవసాయ పథకాలకి ఈ రిజిస్ట్రీ ఆధారంగా మారనుంది.



**-అగ్రి స్టాక్ రిజిస్ట్రేషన్ ఎలా చేయాలి?**

రైతులు ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు 1).సమీపంలోని మీ-సేవ కేంద్రం లేదా వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) వద్దకు వెళ్లాలి. 2). ఆధార్ కార్డు, భూమి పత్రాలు, బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకెళ్లాలి. 3).ఆధార్‌కు మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండాలి. 4).బయోమెట్రిక్ ద్వారా ధృవీకరణ పూర్తి చేయవచ్చు. 5).రిజిస్ట్రేషన్ అనంతరం రైతు వివరాలు రైతు రిజిస్ట్రీలో నమోదు అవుతాయి.

పలిమెల మండలంలో ప్రధాన సమస్య - ఆధార్‌కు ఫోన్ నెంబర్ లింక్ లేకపోవడంపలిమెల మండలంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఆధార్ కార్డులకు మొబైల్ నెంబర్ లింక్ లేకపోవడం. ఈ కారణంగా అనేక మంది రైతులు అగ్రి స్టాక్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేకపోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. గత వారం రోజుల క్రితం నుంచి మీ-సేవ కేంద్రాల్లో కేవలం 15 రూపాయలు చెల్లించి బయోమెట్రిక్ విధానంలో నమోదు చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.

**-35 శాతం రిజిస్ట్రేషన్ పూర్తి - ఏఈఓ శరత్**

ఈ సందర్భంగా పలిమెల మండల వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) శరత్ మాట్లాడుతూ..ఇప్పటి వరకు పలిమెల మండలంలో సుమారు 35 శాతం రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి అయింది. మిగిలిన రైతులు కూడా ముందుకు వచ్చి తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

**-100 శాతం లక్ష్యంతో గ్రామగ్రామాన అవగాహన**

అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీని 100 శాతం పూర్తి చేయాలనే లక్ష్యంతో పలిమెల మండలంలోని అన్ని గ్రామాల్లో దండోరా వేయించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తినిపీ శరత్ తెలిపారు. గ్రామస్థాయిలో వ్యవసాయ అధికారులు, గ్రామపంచాయతీలు కలిసి రైతులను రిజిస్ట్రేషన్ దిశగా ప్రోత్సహిస్తున్నమన్నారు. అగ్రి స్టాక్ రైతు రిజిస్ట్రీ భవిష్యత్తులో రైతుకు ఒక డిజిటల్ గుర్తింపుగా మారనుంది. అందువల్ల పలిమెల మండలంలోని ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకొని త్వరితగతిన రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# పలిమెల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**పలిమెల, జనవరి 12, ప్రభాతవార్త**

పలిమెల మండల తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలిమెల మండల వాస్తవ్యులైన పదాల రవి, జనగామ రామకృష్ణులు తమకు చెందిన భూములకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను దరఖాస్తు రూపంలో అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో పలిమెల తహసిల్దార్‌తో పాటు పంకెన, సర్వాయిపేట క్లస్టర్లకు చెందిన గ్రామ పాలన అధికారులు పాల్గొని ప్రజల



నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే ందుకు అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

# వివేకానందుడు యువతకు స్ఫూర్తి ప్రదాత

**-బిజేపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి**

**-బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు**

కాటారం, జనవరి 12, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో మహనీయుడు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ మహనీయుడు అతని యొక్క ఆశయాల సిద్ధాంతాలని నెమరు వేసుకుంటూ యువతకు యువత పూర్తి ప్రధాత మార్గదర్శి, భారతదేశ సౌధాన్ని ప్రపంచ దేశాలకు సాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని అన్నారు. ఆ మహనీయుడు ఏదైతే కలలుగన్నడో ఈ భారతదేశంలో ఉన్నటువంటి సనాతన ధర్మం వర్ధిల్లాలని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని దేవాలయాలను సందర్శించి ఈ దేశానికి యువతే బలం యువతే బలంగా ఉంటే ఏదైనా సాధించగలమని చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద ఈ హిందూ ధర్మంలో పుట్టి ఎవరైనా మతం మార్చుకుంటే తన తల్లిని మార్చుకున్నట్టుని చెప్పిన గొప్ప వ్యక్తి మహనీయుడు స్వామి నువ్వు 100 సార్లు ఓటమి చెందిన వెనుకడుగు వేయకుండా నూట ఒకసారి కూడా ప్రయత్నం చేయమని చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఈ భారతదేశమున్నటువంటి దుమ్ము, దూలి, మట్టి, గాలి నాకు పవిత్రమైన అని సాధ్య మహనీయుడు అందుకే భారతదేశంలో ప్రతి ఒక్క విందు నేను హిందువుగా పుట్టిన గర్విస్తున్నాను నేను ఇందు గా జీవిస్తున్న గర్విస్తున్నాను ఈ స్వామి యొక్క సిద్ధాంతాలను ఇతని యొక్క ఆశయాలను నెమరు వేసుకుంటూ యువతంత ముందుకు వెళ్లాలని కోరుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఉన్నటువంటి యువత గంజాయికి, డ్రగ్స్ కు, మందుకు, మగువకు బానిసలు కావద్దని దేశం కోసం ధర్మం కోసం సనాతన ధర్మం కోసం జీవించాలని కోరుకున్న మహనీయుడు స్వామి వివేకనంద అని అన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి నేత, పార్టీ సీనియర్ నాయకులు జిల్లాల శ్రీశైలం యాదవ్, బొమ్మన భాస్కర్ రెడ్డి, బండం మల్లారెడ్డి, బొంతల రవీందర్ ముదిరాజ్, గోగుల రాజేష్, చిలుముల శ్రీనివాస్, ఇంజాపూర్ సదానందం, మంత్రి సునీల్, గంట అంకయ్య నేత, కొండ రాము, చీర్ల అశోక్ రెడ్డి, జిలేష్, నిఖిల్, విశ్వవిందు పరిషత్ పెద్దలు కొట్టే శంకరయ్య, దేవరాజ్, గౌరవ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి గాండ్ల అంశంపై అమీతుమీ

**-రెడ్డి గాండ్లలు బీసీలా..ఓసీలా..? స్పష్టం చేయాలి**

**-జేఏసీ నియోజకవర్గ నాయకులు చిట్యాల శ్రీనివాస్ డిమాండ్**

కాటారం, జనవరి 12, ప్రభాతవార్త



బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రం లో గాండ్ల(రెడ్డి గాండ్ల) అంశంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ మంథని నియోజకవర్గ నాయకులు చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ..మంథని నియోజక వర్గానికి చెందిన స్థానిక ఎన్నికలలో ఫేక్ సర్టిఫికెట్లతో పోటీ పై కాంగ్రెస్ పార్టీ మంత్రి శ్రీధర్ బాబు, బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసన సభ్యులు పుట్ట మధుకర్, బీజేపీ నాయకులైన మూడు పార్టీల వైఖరి ఏంటో చెప్పాలని, ఓట్ల కోసం అసలు బీసీల పై మీ మూడు పార్టీలు కలిసి దొంగ నాటకాలు ఆడుతున్నారు, రెడ్డి గాండ్ల బీసీ లు అయితే చరిత్ర ఆధారంగా కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ఒక కమీషన్ వేసి అసలు రెడ్డి గాండ్ల బీసీలా కాదా అనే నిజాన్ని మంథని నియోజక వర్గ ప్రజలకి, తెలంగాణ రాష్ట్ర ప్రజలకి తెలియజేయాలని ,ఇప్పుడు రెడ్డి గాండ్ల కులం బీసీలు అయితే వాళ్ళకే ఇడబ్ల్యుఎస్ సర్టిఫికెట్స్ ప్రభుత్వం ఎందుకు ఇచ్చిందో సమాధానం చెప్పాలి అని అన్నారు. రెడ్డి గాండ్ల కులం అసలు బీసీల, ఒసిల అని వాళ్ళకి ఏదో ఒకటి చెప్పుకునే స్పష్టంగా అవకాశం కల్పించాలి అని, కేవలం ఎన్నికల కొరకు, ఓట్ల కోసం అబద్దాలు ఆడుతూ మూడు పార్టీలు కలిసి మంథని నియోజక వర్గ ప్రజలను రెచ్చగొడుతూ విభజించి పాలిస్తున్నారు అని, ఇంకా ఈ విషయంలో స్పందించక పోతే మీ మూడు పార్టీలనీ బొంద పెడ్తూ మంథని నియోజక వర్గం లో మీ మోస పూరిత మాటలు గడప గడపకి ప్రచారం చేస్తూ రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తాం అని అన్నారు. ఏ పార్టీ నాయకుల వ్యక్తి గత విషయాలు మాకు అవసరం లేదని, మా మంథని నియోజకవర్గ ప్రజలు శ్రేయస్సే ముఖ్యం అని తెలియజేశారు.

## విశ్వతేజుడు వివేకానందుడు..

**-వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు**

**-ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు**

కాటారం, జనవరి 12, ప్రభాతవార్త



స్వామి వివేకానంద 163వ జయంతి సంధర్భంగా గారేపల్లి మండల కేంద్రంలోని వివేకానందునిని పూలమలతో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విద్యా సంస్థల అధినేత వలుస వేంకటేశ్వర్లు మాట్లాడుతూ..వివేకానందుడు యువతకు స్ఫూర్తి ప్రధాత, భారతావనికి ఆధ్యాత్మిక కెరటం, చిరుప్రాయంలోనీ ఆదర్శమూర్తి భారతీయ ఆత్మను ఆవిష్కరించిన మహానీయుడని, తేజస్సు కలిగిన జ్ఞాన కీరిటం భరతభూమిపై వికస్నిచిన తేజం, భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను, దేశ ఔన్నత్యాన్ని కాపాడుతు, రామకృష్ణుని ప్రియ శిష్యుడు అని వివేకానందుడిని సేవలను కొనియాడారు. యువత వివేకానందుడిని స్ఫూర్తిగ తీసుకోని సన్మార్గంలో నడవాలి అని ఆకాంక్షి ంచారు. పాశ్చాత్య పోకడలను పటాపంచలు చేసి భారత కీర్తిని నలుదిశలు చాటిన మహనీయుడు వివేకానందుడని అటు వంటి తేజోమూర్తి, జయంతిని జరుపు కోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. వివేకానందుని జన్మదినాన్ని జాతీయ యువజనోత్స వంగా ప్రభుత్యం జరపటం ముదావహం అని పేర్కొన్నారు.

## ఏబివీపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా 2వ సారి గంట కిరణ్మయి నియామకం

కాటారం, జనవరి 12, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 44వ రాష్ట్ర మహాసభలు జనవరి 3, 4, 5 తేదీలలో శంషాబాద్ కేంద్రంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో రాష్ట్రంలో రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొని రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక రకాల సమస్యల పైన చర్చించి తీర్మానాలు ప్రవేశ పెట్టడం జరిగింది. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నూతన రాష్ట్ర కార్యవర్గన్నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క నూతన కార్యవర్గంలో ప్రస్తుతం శాతవాహన యూనివర్సిటీ లో చదువుతున్న గంటా కిరణ్మయి గారిని 2వ సారి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్‌గా నియమించడం జరిగింది. వీరు గతంలో భూపాలపల్లి నగర కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జిగా మరియు స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ..నాపై నమ్మకంతో 44వ రాష్ట్ర మహా సభలలో 2వ సారి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకి మరియు నా నియామకానికి సహకరించిన కరీంనగర్ విభాగ్ పెద్దలకు నా తోటి కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.అను నిత్యం విద్యారంగ సమస్యల పైన సమస్యల పరిష్కారాన్నికి కృషి చేస్తానని తెలిపారు.

## రుద్ర జిన్నింగ్ మిల్లు పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్‌కు విన్నవించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్**

కాటారం, జనవరి 12, ప్రభాతవార్త



రుద్ర జిన్నింగ్ మిల్లు పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణీలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్‌విన్నవించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మిల్లు సీసీఐ అధికారుల కుమ్మక్కుతో దళారులకు లాభంమరో పక్క ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే విధంగా ట్రేడ్ లైసెన్సు లేకుండానే దళారుల దందాచోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు తక్షణమే కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## పలిమెల గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం..

**-సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి సంకల్పం**

పలిమెల, జనవరి 12, ప్రభాతవార్త



పలిమెల గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పలిమెల గ్రామ సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆమె తెలిపారు. గ్రామంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛ గ్రామ కార్యక్రమాల ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు పల్లె ప్రగతి లక్ష్యాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి చేరేలా పారదర్శకంగా అమలు చేయడమే తమ ధ్యేయమని సర్పంచ్ తెలిపారు. ముఖ్యంగా మహిళలు, రైతులు, యువత అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను చేపడుతూ గ్రామంలో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని అన్నారు. గ్రామ ప్రజల సహకారం, గ్రామపంచాయతీ సభ్యుల సమన్వయంతో పలిమెలను అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**-జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

కాటారం, జనవరి 12, ప్రభాతవార్త

ఖో ఖో క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జయశంకర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో నిర్వహించబడుతున్న కోకో జిల్లా స్థాయి శిక్షణ శిబిరాన్ని సందర్శించి క్రీడాకారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. క్రీడలతో కీర్తి ప్రతిష్టలు వస్తాయని తల్లిదండ్రులతోపాటు ప్రాంతానికి పేరు వస్తుందని, క్రమశిక్షణ పట్టుదలతో క్రీడాకారులు సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం మెండుగా ఉంటుందని అన్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. కోకో శిక్షకులు అశోక్, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట దేవదాస్, మారపాక రాజేంద్రప్రసాద్, కొండగొర్ల రాంనారాయణ, తరుణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ రా మెటీరియల్ కొటేషన్స్‌కు ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఐటిఐ ల విద్యార్థుల శిక్షణ కొరకు సంబంధించిన ముడి సరుకులను కొనుగోలు, సరఫరా కొరకు కొటేషన్స్ కు జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఏర్పడిన కమిటీ నిర్ణయం తీసుకోబడిందని ఐటిఐ భూపాలపల్లి, కాటారం లకు సరిపడా ముడి సరుకుల సరఫరా కొరకు ఆసక్తిగల జీఎస్టీ రిజిస్ట్రేషన్ కలిగిన సప్లయర్స్ నుండి ఫిట్టర్, ఎలక్ట్రిషన్ ట్రేడ్స్ మెటీరియల్ కొరకు సీల్డ్ కవర్ కొటేషన్ ద్వారా సరఫరాదారులు తమ కొటేషన్స్ కు సంబంధించి ముడి సరుకుల లిస్ట్ కొరకు సంబంధిత ఐటిఐ ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని కొటేషన్స్ కమిటీకి అందజేయడానికి ఈనెల 21వ తేదీ వరకు జిల్లా పరిశ్రమల అధికారి వద్ద సమర్పించగలరని ఐటిఐ ప్రిన్సిపాల్ ఎల్ జుమ్లా నాయక్ ప్రకటనలో తెలిపారు.

## వివేకానందడుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**దేశ యువత వివేకుడిని స్ఫూర్తి గా తీసుకోవాలి**

**యువ భారత్ చైర్మన్ : వైద్య ప్రవీణ్ కుమార్....**

**నిరంతరం యువత దేశ అభివృద్ధి కోసం పాటుపడాలి**

**భూర్నపల్లి సర్పంచ్ రామక్రిష్ణ**

భూపాలపల్లి రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:



జాతీయ యువజన దినోత్సవం సందర్భం గా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ యూత్ జాతీయ అధికార ప్రతినిధి యువ భారత్ చైర్మెన్ వైద్య ప్రవీణ్ కుమార్ భూర్నపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల కేంద్రంలో నిర్వహించిన యువజనోత్సవం కార్యక్రమం లో పాల్గొని నివాళులు అర్పించి స్వామి వివేకానంద ని స్మరించుకొని మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామీ వివేకానంద జన్మించిన జనవరి 12న జాతీయ యువజనోత్సవం జరుపుకోవడం భారతీయులు గర్వించే విషయం అని అన్నారు. భారతదేశ యువత సామర్థం ఆనాడే ప్రపంచ వేదికల పై సత్తా చాటినా మహనీయుడు స్వామి వివేకానందడు. ప్రతి యేటా ప్రభుత్వాలు జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత కి అన్ని రకాల పోటీలు నిర్వహించడం సంతోషకరమని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత కి మరింత ఆర్థిక అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు తీసుకరావలిసిన అవకాశం వుంది అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ , సంగి నవీన్ కుమార్, బండి ప్రసాద్, ఏన్జిఓ సెక్రటరీ మైసా, మహేష్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, జనవరి 12 ప్రభాతవార్త;



కిశోర బాలబాలికలను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని మండలంలోని తిరుమలాపురం, రామచంద్రాపురం సర్పంచులు జన్నె సురేష్, గాజె హేమలత లు అన్నారు. గ్రామాలలోని అంగన్ వాడి టీచర్లు అనిత, పూల దేవి ఏర్పాటుచేసిన తల్లుల సమావేశానికి సర్పంచ్ లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కిశోర బాలబాలికలకు వ్యాధి నిరోధక టీకాలను సమయానుకూలంగా వేయించాలని పల్లె దవక నా మెడికల్ ఆఫీసర్ రాకేష్ కోరారు. అనంతరం తిరుమలాపూర్, రామచంద్రాపురం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను అంగన్ వాడి టీచర్లు , సూపర్వైజర్, జయప్రద లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారి చేతుల మీదుగా బాలామృతం, పల్లి పట్టీలు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి మహేష్, అంగన్ వాడి టీచర్లు రమణమ్మ, త్రివేణి, కిశోర బాలబాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన.... మారని సింగరేణి కార్మికుల బ్రతుకులు

**ఇన్కమ్ టాక్స్ పేరుతో కార్మికుని నిలువు దోపిడి....**

**ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్**

భూపాలపల్లి, జనవరి 12, ప్రభాతవార్త



ప్రభుత్వాలు మారిన సింగరేణి కార్మికుల బ్రతుకులు మారడం లేదని,ఇన్కమ్ టాక్స్ పేరుతో కార్మికుడిని నిలువు దోపిడి చేస్తున్నారని ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశానికి వెలుగులు పంచే సింగరేణి ... ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికులకు జీవితాల్లో మాత్రం వెలుగులు నింపడం లేదని అన్నారు. ఇన్కమ్ టాక్స్ పేరుతో కార్మికులు సంవత్సర వేతనంలో నాలుగు నెలల వేతనం మొత్తం కూడా ఇన్కమ్ టాక్స్ రూపంలో కట్టడం జరుగుతుందని, సింగరేణి సంస్థ గత రెండు సంవత్సరాల నుండి సిఎంపిఎఫ్ చిట్టిలను కూడా ఇవ్వడం మానేసిందని, దీనివల్ల కార్మికుల గరిష్ట వేతనం నుండి ఎంత మొత్తంలో ఇన్కమ్ టాక్స్ మిగతా టాక్స్ లకు చెల్లిస్తున్నామో తెలియడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం అసెంబ్లీ లో ఇన్కమ్ టాక్స్ రద్దు పై బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి కేంద్రానికి పంపించిన ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం దానిపై చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్న చందం గా ఉన్నదని, యాక్టింగ్ చేసిన అన్ని క్యాటగిరీల కార్మికులకు ప్రమోషన్ లు ఇవ్వాలని అన్నారు. ఇకనైనా కేంద్ర బీజేపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు స్పందించి ఇన్కమ్ టాక్స్ రద్దుకై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రంగా రంగా వైభవంగా గోధా రంగనాధుల కళ్యాణం

భూపాలపల్లి, జనవరి 12, ప్రభాతవార్త



భూపాలపల్లి మంజూరునగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోధా రంగనాధుల కళ్యాణం సోమవారం భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించబడింది. ఆలయాన్ని పుష్పాలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించి, వేదమంత్రాల మధ్య కళ్యాణోత్సవం, మాడ వీధుల్లో స్వామి వారి పల్లకి సేవా ఘనంగా జరిగింది. ముందుగా శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అమ్మవారి సారె తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సమ్మేతంగా ఆలయ ధర్మకర్తలు గండ్ర జ్యోతి వెంకట రమణా రెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ సునీత రాజేశ్వర్ రెడ్డి, జెన్కో సీఈ ప్రకాష్ రమణి గాయత్రి, ఎస్ఈ విజయరామ ముత్యాలరావు మరియు ప్రతి రోజు తిరుప్పావై పారాయణం చేస్తున్న గోపికా బృందం ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. లక్కం పద్మ దేవేందర్, బిళ్ళకంటి నీరజ దేవేందర్ గారు వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై గోధా రంగనాధుల దివ్య కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల లోని స్వామి వివేకానంద స్టేడియం లోని జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద గారి స్వరం శతాబ్దం దాటిన నేటికీ ఆ మాటలు యువకుల హృదయంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయని వారన్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ బాధ్యులు మహేష్ శ్రీనివాసరెడ్డి రాజేష్ రాజగోపాల్ బొమ్మ కంటి శ్రీనివాస్ భూపాల్ రావు రత్నాకర్ రావు రాజేందర్ రావు హరీష్ సిహెచ్ పి శ్రీనివాస్ దేవేందర్ శ్రీనివాస్ ఆత్మ చరణ్ రావు అశోకరావు వేణుగోపాల్ అనిల్ రావు గంగారెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనలో మానవత్వ విలువలు మంటగలిసాయి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

భూపాలపల్లి, జనవరి 12, ప్రభాతవార్త



గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో భూపాలపల్లిలో మానవత్వ విలువలు పూర్తిగా క్షీ ణించాయని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి విమర్శించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు డ్రా పద్ధతిలో కేటాయించామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఇళ్లను అమ్ముకున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధం, డ్రైనేజీ, సీసీ రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, దబాయింపులతో పాలన సాగిస్తూ సంస్థను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని, వారసత్వ ఉద్యోగాలు, కాంట్రాక్టుల విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు. గణపురం అభివృద్ధిపై ఉన్న శ్రద్ధ భూపాలపల్లి మున్సిపాలిటీపై ఎందుకు లేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ మోసాలను గుర్తించి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ నాయకులు బుర్ర రమేష్, సిగ్గం సిద్ధు, పిల్లల మరి నారాయణ, నూనె రాజు, బిబి చారి తదితరు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె ( ఐజెయూ) కార్యవర్గాన్ని సన్మానించిన భక్త మార్కండేయ, పద్మశాలి సేవా సంఘం బాధ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సోమవారం అంగడి బజార్ లోని భక్త మార్కండేయ స్వామి దేవాలయానికి ఆహ్వానించి సంఘ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో కార్యవర్గ సభ్యులందరికి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ ఆధ్వర్యంలో వారి కార్యవర్గం శుభాకాంక్షలు తెలిపి కండువాలు కప్పి, వేద బ్రాహ్మణుల చే ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షులు భోగ గంగాధర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల ను వెలికి తీస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. అలాగే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పద్మశాలి సేవా సంఘం పలు సామాజిక కార్యక్రమాలు చేస్తూ, మార్కండేయ స్వామి దేవాలయం లో ప్రతీ సోమవారం ప్రత్యేక పూజలు, సత్సంగం తో పాటు హారతి కార్యక్రమాలు కొనసాగించటం అభినంద దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, కార్యదర్శి గాదాసు రాజేందర్, ఉపాధ్యక్షుడు భోగ రాజ్ కుమార్, కోశాధికారి కొక్కుల ప్రభాకర్, మ్యాన శబరి,మంచాల జమున, వేముల శంకర్, కొప్పు సందీప్, కస్తూరి నరేష్, మాజీ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ లు పాల్గొనగా, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి,గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, సామ మహేష్, వాసం రఘు కుమార్ లు పాల్గొన్నారు.



# ఊరెళ్లుతున్నారా.... జర జాగ్రత్తలు పాటించండి



**బచ్చన్నపేట, జనవరి 12 ప్రభాతవార్త :**
పబ్లిక్ హాలిడేలు కొనసాగుతున్న నేపథ్యంలో బచ్చన్నపేట పోలీసులు ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు తరలి ప్రజలతో పాటు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లే ప్రజల ఇండ్లల్లో చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం బచ్చన్నపేట పోలీసు సిబ్బంది మైక్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రతా సూచన లతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హమీద్ మాట్లాడుతూ సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ కానీ, డిజిటల్ లాకింగ్ సిస్టమ్ అమర్చుకోవాలన్నారు. బీరువా తాళాలు ఇంటిలో బెడ్ క్రిందకాని, బట్టల క్రిందకాని పెట్టకుండా, వెంట తీసుక వెళ్ళాలి. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనా లకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది, ఇంటి ముందు గేటుకు తాళం వేయకండి. తాళం వేస్తే ఇంటిలో ఎవరు లేరని దొంగలు గుర్తిస్తారు. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయాలన్నారు. అనంతరం ప్రజల సహకారం ఉంటేనే నేరాలను నివారించగలమని, ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ నర్సిరెడ్డి, యాదగిరి, రమణా, రాకేష్, తిరుపతి, తిరుపతిరెడ్డి, విజయ్ కుమార్, అఖిల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ యువజన అవార్డుకు ఎంపికైన వంగ సుదర్శన్‌రెడ్డి యువజనసంఘం



**బచ్చన్నపేట, జనవరి 12 ప్రభాతవార్త :**
సామాజిక సేవారంగంలో విశేష కృషిచేస్తున్న బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్ నగర్‌కు చెందిన వంగ సుదర్శన్ రెడ్డి యువజన సంఘం ప్రతిష్టాత్మకమైన ఉత్తమ యువజన అవార్డు ను అందుకుంది. వివేకానంద టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేశారు.

మండలస్థాయిలో యువతను ప్రోత్సహిస్తూ, సామాజిక స్పృహతో పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను విఎస్ఆర్ యువజన సంఘాన్ని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డును సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనంజయ్ కుమార్, రెడ్డబోయిన నరసింహులు అసోసియేషన్ ప్రతినిధుల చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ధనంజయ్ కుమార్ మాట్లాడుతూ తమసంఘం చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి ఉత్తమ యువజన అవార్డుఖి అందించినందుకు వివేకానంద టీచర్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ గుర్తింపుతో తమ సభ్యుల్లో మరింత ఉత్సాహం పెరిగిందని, భవిష్యత్తులో మండలఅభివృద్ధికి, పేదప్రజల సేవకు మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం..

## పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 6, 7, 8, 9, 12, 26, 27, 28, 29 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి సోమవారం రోజున భూమి పూజ శంకుస్థాపనలు



చేసి, వారికి ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో పలు వార్డులో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు భూమి పూజ వారందరికీ మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం అజెండాగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద, బందంపల్లి రాజీవ్ రహదారి వద్ద నూతన హై మాక్స్ లైట్స్ ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికనపల్లి రవికుమార్, గుజ్జుల కుమార్, పలు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ పీటీఎస్‌లో వింటర్ జీఈఎం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**
ఎన్‌టీపీసీ పవర్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన వింటర్ జీఈఎం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కాకతీయ ఆడిటోరియంలో ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శీతాకాల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జీఈఎం విద్యార్థులు తమ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ముగింపు కార్యక్రమం దీప ప్రజ్వలనతో ప్రారంభమై, ఎన్‌టీపీసీ గీతం ఆలపనతో కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ టీ) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ విభాగాధిపతి బిజోయ్ కుమార్ సిక్దార్ మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. జీఈఎం విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# క్రీడలతో ఖండాంతర ఖ్యాతీ..



**నర్మెట, జనవరి 12 ప్రభాతవార్త :**
క్రీడలతో మానసికోలాసం దేహదారుఢ్యంతోపాటు ఖండాంతర ఖ్యాతి లభిస్తుందని సర్పంచ్ డాక్టర్ పగిడిపాటి రాజు అన్నారు. మండలంలోని ఆగాపేటలో ఏపిఎల్ సీజన్ 2 క్రికెట్ క్రీడలను సోమవారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. గ్రామీణ యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్ కుమార్, మాజీ సర్పంచి ముప్పిడి లక్ష్మి, విజయ ప్రతాప్, వార్డు సభ్యులు శ్వేత, సుధాకర్, కళ్యాణి, రాజు, జహంగీర్, చిరంజీవి, కమిటీ సభ్యులు ఉప్పలయ్య, ప్రదీప్, నక్క సంపత్, శ్రీనివాస్, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లను సన్మానించిన గెల్లు శ్రీనివాస్‌యాదవ్



**రఘునాథపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :**
ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్‌లో నూతనంగా బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిపిన సర్పంచులను తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ జిల్లాకు చెందిన వివిధ గ్రామ సర్పంచులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగరి ప్రశాంత్ యాదవ్, యశ్వంతపూర్ గ్రామసర్పంచ్ బొల్లా సంపత్ యాదవ్, గోవర్ధనగిరి గ్రామసర్పంచ్ తోటకూరి సదానందం యాదవ్, రామారాయిని బంగ్లా గ్రామసర్పంచ్ కోమలత కనకయ్య యాదవ్, వెల్ది గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు, ముసిపట్ల అరుణ్, గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులను కలిసిన ఖిలాషాపురం సర్పంచ్



**రఘునాథపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :**
ఇటీవల జరిగిన స్థానిక సంస్థల్లో గెలుపొందిన మండలంలోని ఖిలాషాపూర్ గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ఎమ్మార్వో, ఎంపీడీలను మర్యాద పూర్వకంగా కలిసి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు కావటి యాదగిరి, కో ఆర్డినేటర్ ముప్పిడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మహిపాల్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ జిట్టే వీరస్వామి, మైనారిటీ మండల అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, ఖీలాషాపూర్ యూత్ అధ్యక్షులు మేడే అశోక్, సంగి రాజు మెంబెర్ బుడిగే సునీత, శాగ అరుణ్, షబీర్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 163 వ జయంతి

రాయపర్తి ప్రభాతవార్త జనవరి

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీశ్రీశ్రీ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డివరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లిఖి గ్రామంలోశ్రీ స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని పూల మాల వేసి నివాళ్లు అర్పించిన విగ్రహ దాత దాశ్రీశ్రీ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపతి శ్రీనివాస్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక సర్పంచ్ రాపాక పద్మ, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్, వివేకానంద యూత్ వ్యవస్థపాక అధ్యక్షులు ముద్రబోయిన శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు చెన్నబోయిన విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు కత్తి సుధాకర్, పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, ఐత జంపి యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు టీచర్లను కేటాయించండి

భీమదేవరపల్లి : జనవరి 12 (ప్రభాత వార్త)



అంగన్వాడి కేంద్రంలో బాలింతలకి, గర్భవతులకి పౌష్టికాహారాన్ని కోడిగుడ్లు, బాలామృతం పాలను భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారు స్వామి గౌడ్ అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందే విధంగా చూడాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వరూప ను కోరడం జరిగింది. భీమదేవరపల్లి మండల కేంద్రంలో రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నప్పటికీ ఒక్క అంగన్వాడి టీచర్ కూడా లేకపోవడంతో ఇన్చార్జ్ అంగన్వాడి టీచర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని దయచేసి రెండు అంగన్వాడి కేంద్రాలకి ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుశీల , ఇన్చార్జ్ టీచర్, గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను సకుటుంబ సమేతంగా దర్శించుకున్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

జనవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కోడెను కట్టేసి మొక్కులు చెల్లించుకున్నారు. భీమేశ్వర ఆలయంలోని శివ లింగానికి అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంతో క్షేమంగా ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. అనంతరం వేద పండితులు కండువా కప్పి, వస్త్రాలు, ప్రసాదాలు అందించిన ఆశీర్వచనలు ఇచ్చారు.

## అమ్మవారిపేట సమ్మక్కసారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సెంట్రల్ జోన్ డిసిపి,దార.కవిత

కాజిపేట్ మండల్ జనవరి12(ప్రభాతవార్త)

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అమ్మవారిపేట గ్రామం నందు ఈ నెల 2831 వరకు జరగనున్న మేడారం జాతరకు సంబంధించిన బందోబస్తు రక్షణ తదితర అంశాల గురించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డిసిపి,దార.కవిత స్వయంగా వెళ్లి దర్శించారు. జాతర యొక్క 4 రోజులలో ఏ రోజు ఏమి కార్యక్రమాలు పూజలు జరుగుతాయో,ఎంత మంది భక్త జనాభా వస్తారో, యాత్రికులకు ఏలాంటి సౌకర్యాలు ఏర్పాట్లు గతంలో ఏవైనా అనుకోని సంఘటనలు అసౌకర్యాలు జరిగాయా జాతర కార్యవర్గం సభ్యులు ఎవరెవరు ఏమి పని చేస్తున్నారని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి,దార.కవిత మాట్లాడుతూ అమ్మవారిపేట గ్రామం లో స్వయంభువుగా వెలిసిన సమ్మక్క,సారలమ్మ అమ్మవార్లను దర్శించుకోవడం ఆనందంగా ఉంది,అన్నారు. ఈసారి జాతరకు పటిష్ట భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా క్షేమంగా అమ్మవార్లను ప్రతి ఒక్కరు దర్శించుకునే విధంగా క్యూ లైన్లను ఏర్పాటు చేసి జాతర ప్రశాంతంగా జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిపి తో పాటు ఏసీపీ,కాజిపేట్ ప్రశాంత్ రెడ్డి , మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్, ఎస్సై,పి.రాజ్ కుమార్, వారి సిబ్బంది,స్థానిక కార్పొరేటర్ జలగం.అనిత రంజిత్,ఆలయ చైర్మన్,కోడూరి.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురం సర్పంచిని సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్

ధర్మసాగర్ జనవరి 12( ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో ధర్మసాగర్ మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు తోకల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విచ్చేసి నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరించి రెడ్డి సంఘం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచిగా గెలిచిన ధర్మపురం సర్పంచ్ బొమ్మనేని రమాదేవి రగోత్తమ్ రెడ్డిలను తెలంగాణ ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండలంలోని రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు ఆసక్తికరంగా 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో క్రీడా పోటీలు

కాజిపేట్ మండల్ జనవరి12(ప్రభాతవార్త)

కాజీపేట రైల్వే స్టేడియంలో జరుగుతున్న 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు రెండో రోజు కొలహాలంగా నడుస్తున్న క్రీడా పోటీలు ఐదు రోజుల పాటు,నిర్వహించబడుతున్న పోటీలలో భాగంగా సోమవారం రెండో రోజు కొలహాలంగా ఖో ఖో క్రీడా కారులతో పోటీలు ఉత్సాహంగా నడుస్తున్నాయి. క్రీడాభిమానులతో కాజీపేట పండుగ వాతావరణం తలపిస్తుంది. రెండో రోజు తెలంగాణ ఖోఖో అసోసియే షన్,ప్రెసిడెంట్,జంగా.రాఘవరెడ్డి ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేసారు. ఈ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 2వేల మంది క్రీడాకారులు హాజరయ్యారు. అన్నారు.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా దేవరాజు

ప్రభాతవార్త కోనరావుపేట

కోనరావుపేట మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు . తన నియామకానికి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోనరావుపేట మండలంలోని సర్పంచులు అందరికీ దేవరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## మేడారం మహా జాతర ముఖ్యమైన తేదీలు

జనవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:జనవరి 14 గుడిమేలిగే పండుగ. జనవరి 21 మండమెలిగే పండుగ. జనవరి 27 మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు మేడారానికి పయనం ఇదే రోజున సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలో గల కన్నెపల్లి నుంచి జంపన్న బయలుదేరి మేడారంలోని గద్దెకు చేరుకుంటారు!!జనవరి 28 కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత, ఏటూరునాగారం మండలంలో గల కొండాయి నుంచి గోవిందరాజులు, మహబూబాబాద్ జిల్లా నుంచి బయలుదేరిన పగిడిద్దరాజులు గద్దెకు చేరుకుంటారు!!జనవరి 29 సమ్మక్క దేవత చిలుకలగుట్ట నుంచి బయలుదేరి గద్దెపైకి చేరుకుంటారు!! జనవరి 30 భక్తులు ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకోవడం!!జనవరి 31 దేవతల వన ప్రవేశం. ఫిబ్రవరి 4 తిరుగువారం పండుగ, మహా జాతర ఉత్సవాల ముగింపు.

## ధర్మపురంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

ధర్మసాగర్ జనవరి 12 (ప్రభాతవార్త)

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంధర్మపురం గ్రామం లో సోమవారం ధర్మపురం యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మపురం గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన బొమ్మినేని రమాదేవి రగోత్తం రెడ్డి విచ్చేసి ముగ్గుల పోటీలలో గెలుపొందిన ప్రథమ బహుమతి వేల్పుల అనూష ద్వితీయ బహుమతి సింగారపు కీర్తన తృతీయ బహుమతి ఏ రజిత చతుర్థి బహుమతి గర్దాసు లలితకు పంచమి బహుమతి కుక్కల శ్వేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అంతేకాకుండా ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొన్న 54 మంది మహిళలలకు పార్టిసిపేషన్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ గొట్టం రవి పంచాయితీ సెక్రటరీ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల ధర్మపురం ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మేడమ్ శ్రీదేవి నిర్వహకులుగా ఉండి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మూల వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. పల్లిమక్త గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్టు పక్క సమాచారం మేరకు సోమవారం ఉదయం పల్లిమక్త గ్రామానికి తమ సిబ్బంది కి కనగర్తి మూలవాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్కు తరలించామన్నారు. నిజామాబాద్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గొర్రె బాబు, కనగర్తి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ రావులపల్లి మహిపాల్ రెడ్డి ల పై కేసు నమోదు చేశామన్నారు. గత కొంతకాలంగా కనగర్తికి చెందిన మూడు ట్రాక్టర్లు రాత్రిపూట ఇతర గ్రామాలకు ఇసుక రవాణా చేయడం విశేషం.

## ఇందిరమ్మ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

బీబీనగర్, జనవరి 12 ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంతో పాటు అన్నంపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. అదే విధంగా పూర్తి చేసిన వెంటనే డబ్బులు మీ ఖాతాలో జమ అవుతాయన్నారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి మీ గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. మిగిలిన ఇండ్ల ను త్వరగా పూర్తి చేసేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి జాకీర్ పాల్గొన్నారు.